# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 13 - ఆగస్టు - 2026 : పేజీలు 12


## ఎడారి నివారణకు ప్రత్యేక నిధులివ్వండి



### కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే, ఎంపీల విజ్ఞప్తి

**రాయదుర్గం ఆగస్టు 12 మనం న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కనేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో ఎడారి నివారణకు రూ.150కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో బుధవారం ఆయనకు

మిగతా 2లో

## పెనుకొండ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విత్తన బంతులు వేదజల్లే కార్యక్రమం



- పర్యావరణ పరిరక్షణ, హరితాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయం : బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ విత్తనాలు సిద్ధం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం
- శ్రీ సత్యసాయి జిల్లాలో 13 లక్షల సీడ్ బాల్స్, 113 ప్రాంతాల్లో విత్తనాల విసిరివేత కార్యక్రమం
- గ్రీన్ పాస్‌పోర్ట్ ద్వారా ప్రతి శుభకార్యానికి ఒక మొక్క నాటాలని పిలుపు
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్
- సీడ్ బాల్స్ ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాలతో పచ్చదనం పెంపు
- విద్యార్థులు సోషల్ మీడియా, స్క్రీన్ టైమ్‌కి దూరంగా ఉంటూ ప్రకృతి సేవలో నిలవాలి
- నకిలీ ప్రదేశాలు, చెరువుల్లో పశుగ్రాసం, బయోచార్ వినియోగంపై ప్రత్యేక దృష్టి



**పెనుకొండ ఆగస్టు12 మనంన్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర బిసి సంక్షేమ,చేనేతశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

మిగతా 2లో

## మంత్రి పేరు చెప్పి...

# జడ్పీలో కమ్మటి పాలన..!





మిగతా 2లో

- డిప్యూటీ సిఈఓ సిమ్ కార్డ్ ,ఛాంబర్, వెహికల్ వాడేస్తున్న ఏవో మళ్లీ
- కలెక్టర్ కార్యాలయంలో ఆ సీసీ ఏవోకి అండదండగ?
- సీఈఓకి తెలియకుండా సెలవుల సర్దుబాటా?
- సత్యసాయి జిల్లా కలెక్టర్ విసికి ఈ ఏవో హాజరుపై ధూమారం
- జిల్లా ఐఏఎస్‌ల మౌనంపై సీనియర్ ఎంపీడీవోలు, డిడివోలు ఆవేదన
- మళ్లీ మళ్లీ ఆ స్థానం నీదేనంటూ హామీ ఇస్తున్న ఆ మంత్రి జడ్పీ పిఏ?
- పొలిటికల్ పైరవీలతో మళ్లీ జెడ్పిని గాడితప్పించేందుకు ప్రయత్నాలు

**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** చింత చచ్చిన పులుపు చావలేదు అంటారు బహుశా ఇదేనేమో. ఓ ఉద్యోగి ప్రభుత్వ సొమ్ము మేసి, జైలు పాలై, ఇంకా కక్కాల్సిన సొమ్ము లక్షల్లో ఉన్న కింద మీద పడి మళ్ళీ ఉద్యోగం తెచ్చుకున్న ఆ తప్పుడు బుద్ధి మాత్రం మారలేదట. అంతటి పవిత్రమైన ఆ కులంలో తప్పుడు పనులకు కులం కార్డు వేసుకొని

# గుత్తిలో మట్కా-గంజాయి జోరు...




## చైన్ స్నాచింగ్‌లతో ప్రజల్లో భయం

### వరుస ఘటనలతో కలవరపడుతున్న ప్రజలు.. పోలీసుల నిఘా శూన్యం

**అనంతపురం , ఆగస్టు 12 (మనంన్యూస్):** గుత్తి పట్టణంలో నేరాల పరంపరపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఓవైపు వరుస చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు జరుగుతున్నాయన్న ఫిర్యా దులు వినిపిస్తుండగా.. మరోవైపు గంజాయి, మట్కా కార్యకలాపాలు కూడా పట్టణం, మండలపరిధిలో విస్తరిస్తున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. నేరాలను అరికట్టాల్సిన పోలీసుయంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.గత నెలలో గుత్తి బస్టాండ్‌లో అనంతపురం వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉన్న ఓ మహిళ వద్ద సుమారు 16 తులాల బంగారం పోయినట్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే బైక్‌పై వచ్చిన దుండగులు ఓ వృద్ధురాలి మెడలోని సుమారు ఆరు తులాల బంగారు చైన్‌ను లాక్కెళ్లిన ఘటనపై కూడా కేసు నమోదైనట్లు తెలుస్తోంది.తాజాగా కొన్ని రోజుల క్రితం గుత్తి పట్టణంలోని జంగల్ కాలనీలో నివసించే ఓ మహిళ మెడలోని చైన్‌ను దుండగులు లాక్కెళ్లినట్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.ఇలా ఒక ఘటన తర్వాత మరో ఘటన జరుగుతున్నా దొంగలపై కఠిన చర్యలు ఎప్పుడు తీసుకుంటారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారులు, బస్టాండ్, కాలనీలు, రద్దీ ప్రాం తాల్లో నిఘా పెంచడంతో పాటు అను మానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా గుత్తి పట్టణం, మండల పరిధిలో మట్కా, గంజాయి కార్య కలాపాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరో పణలు వినిపిస్తున్నాయి. యువతను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి కార్యకలాపాలు విస్తరిస్తే భవిష్యత్తులో నేరాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్కా, గంజాయి వెనుక ఉన్న అసలు నిర్వాహకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పనులు వేగవంతం చేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి

- అనంతపురంలో ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన
- నిర్ణీత కాలవ్యవధిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 12 మనం న్యూస్ :** అనంతపురం నగరంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ( ఐసిఏఐ ) సంస్థకు నూతన భవనాన్ని ఏర్పాటు చేసేందుకు మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్‌టీయూ మెయిన్ రోడ్డులోని సెరికల్చర్ కార్యాలయంసమీపంలోఏపీఐఐసి ఆధ్వర్యంలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఫ్లాట్టెడ్‌ఫ్యాక్టరీ కాంప్లెక్స్ -ఎఫ్ఎఫ్‌సి ) పరిసర ప్రాంతంలో ఐసిఏఐ ( ఐసిఏఐ ) నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,

మిగతా 2లో



# పనులు వేగవంతం చేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి

జిల్లా అధికారులు, ఏపీఐఐసిఅధికారులు, ఐసిఏఐ ప్రతినిధులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ నాగకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, ఏపీఐఐసి డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఐసిఏఐ ప్రతినిధులు తదితరులు స్థలాన్ని సందర్శించి, నూతన భవన నిర్మాణానికి సంబం ధించిన వివిధ అంశాలపై చర్చించారు.అనంతరం ఏపీఐఐసి ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ( ఎఫ్ఎఫ్సి ) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్, పనులను మరింత వేగవం తం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఆధునిక పారిశ్రామిక మౌలిక వసతులతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీఐఐసి అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అనంతపురం నగరంలోని చిన్న పారి శ్రామికవేత్తలకు మెరుగైన పారిశ్రామిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి అనువైన స్థల పరిశీలన జరగడం ద్వారా అనంతపురం నగరంలో వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక మరియు వృత్తిపరమైన సేవలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## ఎడారి నివారణకు ప్రత్యేక నిధులివ్వండి

వినతిపత్రం సమర్పించారు.దక్షిణ భారతదేశంలోనే ఎడారి ఛాయలు వేగంగా విస్తరిస్తున్న రాయదుర్గం ప్రాంతానికి ప్రత్యేకంగా కేంద్ర నిధులు మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని మాల్యం నుంచి దర్గా హొన్నూరు వరకు దాదాపు 20 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇసుకమేటలు, ఇసుక దిబ్బలు విస్తరించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎడారి క్రమంగా విస్తరిస్తుండటంతో స్థానిక ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వీటి నివారణ కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొంతమేర ప్రయత్నం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఆనాడు చర్యలు తీసుకున్నప్పటికీ, అవి పూర్తిగా ఫలప్రదం కాలేదని తెలిపారు. ఏటికేడు ఎడారీకరణ క్రమంగా విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని, శాస్త్రీయ అధ్యయనాలు కూడా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం రాజస్థాన్ లోని ఎడారి ప్రాంతాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసింద న్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఎడారి నివారణకు తీసుకోవలసిన చర్యలపై బృందం అనేక సిఫార్సులు చేసినట్లు తెలిపారు. అయితే సాధారణ నిధులు ఎడారినివారణచర్యలఅమలుకుఏమాత్రంసరిపోవనిమంత్రిదృష్టికి తీసుకెళ్లారు. కావున రాబోయే మూడేళ్లలో ఉపాధి హామీ పథకం కింద ప్రత్యేకంగా ఎడారి నివారణ కోసం రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారానే ఎడారి నివారణ చర్యలు చేపట్టడానికి సాధ్యపడుతుందని వివరించారు. తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరలోనే తగిన సమాచారం అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు.

## గురుకుల పాఠశాల నుంచి విద్యార్థి అదృశ్యం

**ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన.. సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి**



**కనేకల్ ఆగష్టు 12 మనంన్యూస్** : కనేకల్ క్రాస్ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియేట్ మొదటి సంవత్సరం బైపీసీ కోర్సు చదువుతున్న పీకే శివ కుమార్ బుధవారం ఉదయం పాఠశాల నుంచి కని పించకుండా పోయినట్టు సోషల్ మీడియా వేదికగా హల్ చల్ అవుతోంది. రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట మండలం రంగచేడు గ్రామానికి చెందిన శివకుమార్ తండ్రి పీకే తిప్పేస్వామి.బుధవారం ఉదయంనుంచికుమారుడిఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పాఠశాల పరిసర ప్రాం తాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో శివకుమార్ కోసం గాలిస్తున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు అతని ఆచూకీ లభించ లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.విద్యార్థి వివరాలు: పీకే శివకుమార్, ఫస్ట్ ఇయర్ బైపీసీ, కనేకల్ క్రాస్ గురుకుల పాఠశాల. తండ్రి: పీకే తిప్పేస్వామి. స్వగ్రామం: రంగచేడు, గుమ్మగట్ట మండలం.శివకుమార్ ఆచూకీ ఎవరికైనా తెలిసినా, ఎక్కడైనా కనిపించినా వెంటనే కుటుంబ సభ్యులకు లేదా సమీప పోలీసులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్: 9652394725

# మంత్రి పేరు చెప్పి... జడ్పీలో కమ్మటి పాలన..!

ఆ కుల నేతలను కలుస్తూ వారి వద్ద ఉన్న ఆ కమ్మటి సీసీలను మచ్చిక చేసుకుని పొలిటికల్ పైరవీలతో మళ్లీ జడ్పీని గాడి తప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడట. ఈ అధికారి వక్ర పనులకు ఏకంగా ఓ మంత్రి పేరును పలుచోట్ల వాడుతున్నాడని, మంత్రి వద్ద ఉన్న ఆ పిఏ ఈ అధికారికి నమ్మినబంటని, ఏమి చేసినా ఆ మంత్రి ద్వారా వెనకేసుకొస్తాడని అభం శు భం తెలియని ఆ మంచి మంత్రి పేరును ఈ ఏవో తప్పుడు పనులకు వినియోగించడాన్ని పలువురు సీనియర్ ఎంపీడీవోలు,డిడివోలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. కులం కార్డుతోజడ్పీలో అదే దర్పం....జిల్లా పరిషత్‌లో ఏఉద్యోగికి సెలవు కావాలన్నా సిఈవో అనుమతి తప్పనిసరి, ఒకవేళ సీఈఓ సెలవులో ఉంటే డిప్యూటీ సీఈవో చాలు. అయితే వారిద్దరి ప్రమేయం లేకుండా ఇక్కడి ఆ ఏవో ఇష్టం వచ్చినట్లుగా పలువురు ఉద్యోగులకు సెలవుల సర్దుబాటు చేస్తున్నాడని తెలుస్తుంది. ఈయన సెలవుల సర్దుబాటు ఏ రేంజ్ లో ఉందంటే నూతన డిప్యూటీ సీఈవో జడ్పీలో చేరి అర్ధ నెల గడవకముందే సెలవులో వెళ్ళాడు. అది కూడా అత్యంత విలువైన జిల్లా కలెక్టర్ల వీసీలు ఉన్న సమయంలో. ఆయనకు ఆ సెలవు ఇచ్చింది ఎవరో మీకు తెలుసా ఎవరో కాదండోయ్ మన ఏవో మల్లినే. అది కూడా జిల్లా పరిషత్ ఉన్నతాధికారి అయిన సీఈవోకి తెలియ కుండా సెలవిచ్చాడని కార్యాలయ విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే విషయంపై సత్యసాయి జిల్లా కలెక్టర్ మనంలో నిన్నటి రోజు వచ్చిన మారని మళ్ళీ కథనాన్ని చూసి సీఈఓకి కాల్ చేశాడట. వీడియో కాన్ఫరెన్స్ కు జడ్పీ సీఈఓ హోదాలోహాజరైన ఆ అధికారి ఎవరు? అతని హోదా ఏంటి? డిప్యూటీ సీఈఓ, సిఈఓ లేరా? హాజరైన వ్యక్తి కంటే సీనియర్ ఎంపీడీవోలు, డిడివోలు, సమర్థులైన అధికారులు లేరా అని ఆ ఐఏఎస్అడిగిన ప్రశ్నలకు సమర్థవం తమైన విధులు నిర్వహించే ఆ నిజాయితీ జిల్లా పరిషత్ సీఈవో సైతం ఏమి చెప్పాలో అంతుపటక, ఆమెకే తెలియ కుండా డిప్యూటీ సీఈవో హోదాలో ఆ ఏవో హాజరైన విషయాన్ని కార్యాలయ పరువు కాపాడుకు నేందుకు తప్పదని కప్పిపుచ్చి నీళ్లు నమిలిందని తెలిసింది. పొలిటికల్ పైరవీలతో అర్హతకు మించి మళ్ళీ అన్ని వాడేస్తూ.... ఆ యావ చావలేదు.ప్రభుత్వ సొమ్ముమేసి జైలుకూడు తిన్నమెదలో కులం కార్డు వేసుకొని పొలిటికల్ పైరవీలతో నాడు ఎందరో సీనియర్ ఎంపీడీవోలు, డిడివోలు ఉన్న డిప్యూటీ సీఈవో స్థానాన్ని అడ్డదారిలో సొంతం చేసుకున్నాడు. ఆ ఆనందం రెగ్యులర్ డిప్యూటీ సి ఈఓ రాకతో సన్నగిల్లిన ఆ యావ మాత్రం చావకుండా ఆ డిప్యూటీని ఆ మంత్రి వద్ద ఉన్న పిఏ పలకరింపులతో తన ధర్మం ఇంతా అని చాటుకునేలా పాపం అభం శుభం తెలియని ఆ డిప్యూటీని సైతం తన వశం చేసుకున్నాడనే ఆలోచనఆయనది. ఆఆలోచనలోభాగమేసెలవులో డిప్యూటీ ఉన్న సమయంలో ఆ ఉన్నత అధికారికి సంబంధించిన సిమ్ కార్డు మొదలు, నాలుగు చక్రాల వాహనం, వాడేయడమే కాదు ఏకంగా అధికారి చాంబర్ కూడా తెగ వినియో గించుకుంటున్నాడట. ఆ చొరవతోనే సత్యసాయి జిల్లా కలెక్టర్ నిర్వహించిన విసికి సీఈఓ కే తెలియకుండా జడ్పీ సీఈఓ హోదాలో హాజరుకావడం పైనే సీనియర్ ఎంపీడీవోలు, డిడివోలు మళ్లీ జెడ్పి పాలనగాడి తప్పబోతుందేమో అన్న ఆందోళనలో ఉన్నారు. అయితే సత్య సాయి జిల్లా కలెక్టర్ కు తెలిసిన విషయాలు అనంతపురం జిల్లా కలెక్టర్ కు తెలియకుండా ఎన్నో ఎన్నో విష యాలను అక్కడి ఓ సిసి (దీర్ఘకాలికంగా ఏళ్ల తరబడి పాతుకుపోయి) తప్పుడు సంకేతాలు పంపుతూ మీడియా రాస్తున్న కథనాలను కూడా వక్రీకరిస్తూ జిల్లా కలెక్టర్‌కుచెడ్డపేరు తెస్తున్నాడని విశ్వస నీయ వర్గాల సమాచారం. అసలు ఎవరు సిసి అతను ఆస్థానంలో ఉండి ఎం సం పాదించిన ఆస్తులు ఎంత అన్నది కూడాఅత్యంతవిశ్వసనీయ వర్గాలద్వారా మనంకు అందుతున్న సమాచారంతో మరో కథనంలో పాఠకులకు మనం వివరించే ప్రయత్నం చేస్తుంది.

## పెనుకొండ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విత్తన బంతులు వేదజల్లే కార్యక్రమం



విత్తన బంతులు (సీడ్ బాల్స్) వేదజల్లే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్‌తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూపర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడానికి దాదాపు 2.5 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం చేశారని మంత్రి తెలిపారు.సత్యసాయి జిల్లా పరిధిలో దాదాపు 13 లక్షల సీడ్ బాల్స్ సిద్ధం చేసి, 113 ముఖ్య ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా విసిరే కార్యక్రమాన్ని శరవేగంగా చేపడుతున్నట్లు చెప్పారు.అటవీ అధికారులు పశు వుల పేడ (70%), స్థానిక మట్టి (30%) మిశ్రమంతో విత్తనాలు కలిపి తయారు చేసిన సీడ్ బాల్స్‌ను, మనుషులు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా చేరుస్తున్నారని వివరించారు.ప్రతి విద్యార్థి, కుటుంబం తమ ఇళ్లలో జరిగే పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా ఏదేని శుభకార్య సందర్భంలో కచ్చితంగా ఒక మొక్క నాటి దాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపర్యావరణాన్ని పరిరక్షించడం మరియు భూగర్భ జలాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఖాళీ ప్రదేశాల్లో చిన్న చిన్న మట్టి బాల్స్‌తో సీడ్ బాల్స్ తయారుచేసి మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంచాలని సూచించారు.ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా భూమి అనే తల్లి కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని కోరారు. మొక్కతో నాటిన సెల్ఫీని ఇండిపెండెన్స్ 2026 మరియు ఇతర ట్యాగ్‌లతో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో పోస్ట్ చేసి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.నేలలో కార్బన్ శాతం తగ్గకుండా బయోచార్‌ను ఉపయోగించడం ద్వారా నేల సారవంతం కావడమే కాకుండా 1 కేజీ బయోచార్ సుమారు 4.5 లీటర్ల నీటిని నిలిపి ఉంచగలదని వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మరియు స్క్రీన్ టైమ్‌కు దూరంగా ఉంటూ వారానికి కనీసం ఒక గంట పర్యావరణ పరిరక్షణకు వెచ్చించాలని హితవు పలికారు. జిల్లాలోని 1,180 చెరువుల్లోని ఖాళీ స్థలాల్లో మరియు పొలాల వద్ద పశువుల కోసం పశుగ్రాసం విత్తనాలను (సీడ్ బాల్స్ రూపంలో) చల్లి గడ్డి కొరతను నివారిం చాలని సూచించారు.అనంతరం మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ డ్రోన్ ద్వారా కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలోకి విత్తన బంతులను (సీడ్ బాల్స్) వేదజల్లడాన్ని ప్రత్యక్షంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ చక్రపాని,అటవీ అధికారులు,డైరెక్టర్లు, ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ నగర్ కాలనీకి తాగునీరు అందించాలంటూ సీపీఐ ధర్నా

**లేపాక్షి,ఆగస్టు 12,మనంన్యూస్:** లేపాక్షి ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఎన్ఆర్ నగర్ కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు టి. శివప్ప,మండలకార్యదర్శిగౌతమ్ కుమార్ మాట్లా డుతూ.. లేపాక్షి పంచాయతీ పరిధిలోని ఎన్ఆర్ నగర్ కాలనీని 2014లో సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు.కాలనీ ఏర్పడినప్పటి నుంచి ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండేళ్ల క్రితం పంచాయతీ ఆధ్వర్యంలో కాలనీలో



బోరు ఏర్పాటు చేసి, మోటారు, పంపుసెట్, పైపులు ఏర్పాటు చేయడంతో పాటు స్టార్టర్‌ను కూడా అక్కడే ఉంచారని తెలిపారు. అయితే విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో బోరు నిరుపయోగంగా మారిందన్నారు.అధికారులకు పలు మార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని నాయకులు ఆరోపించారు. బోరు నుంచి కేవలం రెండు కరెంట్ స్తంభాల దూరంలోనే డీపీ (డిస్ట్రిబ్యూషన్ పాయింట్) ఉన్నందున, వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి బోరును వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమేస్పందించికాలనీప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయ కులు నారాయణరెడ్డి, గుల్జార్, గంగాధర్, రాము, సుధాకర్, సుమన్, టి. రుబియా, భాను, నాం జమ్మనరసింహ,నారాయణప్పతో పాటు కాలనీవా సులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా చౌడేశ్వరి దేవి బోనాల జాతర..

■ ప్రత్యేక పూజల్లో మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ■ సీసీ హరి ఆధ్వర్యంలో బోనాలు..





**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 12 మనంన్యూస్ :** జగన్మాత సృష్టికర్త ప్రపంచ మానవాళికి కొంగు బంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి మాత జయంతి వేడుకలు మండల కేంద్రమైన సో మందేపల్లిలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉజ్జయిని మహం కాళిని తలపించే రీతిలో బోనాలను మండల క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసిహరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు మంత్రి సవితమ్మ, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అంతకుమునుపు ఉదయం 9 గంటలకు పెద్దమ్మ గుడి ప్రాంగణం నుండి సుమారు 1500 బోనాలతో, యువతులు చిన్నారులు తలపై ఎత్తుకుని గ్రామంలోని పురవీధుల గుండా అమ్మ వారి కీర్తనలు లాలి పాటలు పాడుతూ పాత ఊరిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు గావించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ వీవర్, తోగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసిహరి బోనాలకు కావాల్సిన కుండలు, ఇతరత్రా సామాగ్రిని సమకూర్చారు. డప్పు వాయిద్యాలు నడుమ వేదమంత్రాలు నడుమ వేలాది మందితో కూడిన కార్యక్రమం గ్రామంలో కనుల పండుగగా కొనసాగింది. లక్షలాది రూపాయలు వెచ్చించి



కార్యక్రమాన్ని సిసిహరి దిగ్విజయం చేయడం పట్ల గ్రామంలోని అన్ని వర్గాల వారు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో సీసీ హరి మాట్లాడుతూగ్రామంసుభిక్షంగాఉండాలని, చేనేతలు ఆర్థికంగా పుంజుకోవాలని, రైతన్నలు బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు, నాయకులకు, స్థానిక విలేకరులకు సన్మాన సత్కారాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొనగా, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగన్న గోపాల్, ఆకుల అనిల్, గట్టు మహేంద్ర, పల్లా నరసింహ పలువురు కీలకపాత్రను పోషించారు. చౌడేశ్వరి నామస్మరణతో గ్రామం మార్మోగిపోయింది.



# కనుల పండుగగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

బర్త్ డే కేక్‌ను ఆవిష్కరించిన ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య..



**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 12 మనంన్యూస్ :** తొగట వీర క్షత్రియులు ఆరాధ్య దైవం కోరుకున్న కోరికలు తీర్చే జగన్మాత సృష్టికర్త చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు మండల కేంద్రమైన సోమందేపల్లి లో ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆషాడ శుద్ధ అమావాస్య పర్వదినం రోజున అమ్మవారు జయంతి జరుపుకోవడంఆనవాయితీ. ఈసందర్భంగాఅమ్మవారికి ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన సహస్ర కలశాభిషేకం జపత పహుమాలు, అమ్మవారి లాలి సూత్రాలతో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య కార్యక్రమంనిర్వహిస్తారు.వేలాదిమందిభక్తులుఅమ్మవారిని దర్శించుకు నారు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లను ఘనంగా ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ వారు. రాష్ట్ర మంత్రి సవిత, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, సోమందేపల్లి తాసిల్దార్ మారుతి ప్రసాద్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్, పలువురు నాయకులు, వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త డిసిఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంసుభిక్షంగాఉండాలని, చేనేతలు బాగుండాలని,వర్షాలు సకాలంలో కురిసి రైతన్నలు బాగుండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జ్యోతి సంఘం సభ్యులు భక్తులు వేలాది మంది పాల్గొన్నారు.



# బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి పదేళ్ల అటానమస్ హోదా

**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** అనంతపురంలోని బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి 2026–27 విద్యా సంవత్సరం నుంచి 10 సంవత్సరాల పాటు అటానమస్ హోదా లభించింది. కళాశాల విద్యా ప్రమాణాలు, అకడమిక్ పనితీరు, మౌలిక వసతులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల అర్హతలు, పరిశోధన మరియు విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రతిష్టాత్మక హోదా మంజూరైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. అటానమస్ హోదా లభించడం బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ఫార్మసీ విద్యను అందించేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. అటానమస్ హోదాతో విద్యా విధానాలను మరింత ఆధునీకరించడంతో పాటు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, పరిశోధనా దృక్పథం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజవర్ధన్ మాట్లాడుతూవిద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కరికులమ్‌ను అభివృద్ధి చేసు కోవడంతో పాటు ఇండస్ట్రీ ఇంటరాక్షన్, ఇం టర్న్‌షిప్‌లు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యాజ మాన్య ప్రతినిధి కే.శ్రీకాంత్‌రెడ్డి,స్పెషల్‌ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, డీన్ డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ హోదా కళాశాలపై మరింత బాధ్యతను పెంచిందని,విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకునిరంతరంకృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ జీటీ రుద్ర, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మడకశిరలో ఎచ్ఐవి ఎయిడ్స్ నివారణపట్ల అవగాహన

■ గోడ పత్రికలు ఆవిష్కరణ ■ ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బధరీష్



**మడకశిర,ఆగస్టు 12,మనం న్యూస్:** ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ ఇసి) క్యాంపెయిన్)లో భాగంగా మడకశిర పట్టణంలోని ప్రభుత్వజూనియర్‌కళాశాలలో బుధవారం ఎచ్ ఐవి, ఎయిడ్స్ నివారణ పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సుతో పాటు గోడ పత్రికలను విడుదల చేసినట్లు ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బధరీష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సత్య సాయి జిల్లా , ఫోర్డ్ స్వచ్ఛందసంస్థవారి ఆధ్వర్యంలో ఐఇసి కాంపెయిన్, యాక్టివిటీస్ కార్యక్రమలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు హెచ్ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమశీలో భాగంగా హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న అంశంపై స్పష్టంగావివరించారు. హెచ్ఐ,యిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములోకలసిజీవించాలి, హెచ్ఐవి,ఎయిడ్స్, క్షయ వ్యాధిసంబంధం గూర్చి, సుఖవ్యాధులు, చికిత్స గూర్చి,హెచ్ఐవి,ఎయిడ్స్ఏక్ట్2017 అర్ట్ మందులు,అప్పస్క్‌యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 ,క్వీఆర్ కోడ్ గూర్చి స్పష్టంగా వివరిస్తూ విద్యార్థు లకు అవగాహనకల్పించారు. ఈకార్యక్రమంలో ఫోర్డ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బదరీష్,ఫోర్డ్ సంస్థ ప్రతినిధి మలింగప్ప, కళాశాలప్రిన్సిపాల్‌గంగప్ప,ఐసీటీసీ కౌన్సిలర్ నరసింహులు,బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియేన్ చిట్టిబాబు, కళాశాల సిబ్బందిబాబు,రుహీన,తోటన్న,జమీలా, ఫోర్డ్ ప్రాజెక్టుమేనేజర్ అశ్వత్థనారాయణ, ఓ అర్ డబ్ల్యూ' ఎస్‌లులలిత,లక్ష్మీదేవి,గీతా,రంగలక్ష్మి, సాకమ్మ, పిఇలుకళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉమ్మడి వనరుల అభివృద్ధే లక్ష్యం

**నల్లచెరువు,ఆగస్టు 12 మనంన్యూస్:** ఉమ్మడి వనరుల పునరుద్ధరణ, జీవవైవిధ్య పరిరక్షణే లక్ష్యంగా ఐటీసీ, సోషల్ ఆక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ క్రాంతికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా నల్లచెరువు మండలం ఓరువాయి గ్రామంలోని పర్తిగుట్టలో సీడ్‌బాల్స్‌ను డ్రోన్ ద్వారా చల్లేందుకు స్థల పరిశీలనచేశారు.సుమారు 100ఎకరాల్లో సీడ్‌బాల్స్ చల్లేలా ప్రణాళిక రూపొందించారు.పర్తిగుట్టలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాజెక్టు మేనేజర్ క్రాంతికుమార్, యూత్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కళ్యాణ్ పట్నా యక్, వైడీఓవర్ధిని పరిశీలించారు.ఈ సందర్భంగానిర్వహించిన సమా వేశంలో వారుమాట్లాడుతూ ఉమ్మడివనరులనుసంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడుకోకపోతే పర్యా వరణంలో అనేక మార్పులుచోటుచేసుకుంటాయని,ఎల్‌నినో ప్రభావంతోఎదురవుతున్న పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రాజెక్టులో భాగంగా గ్రామ ంలో రూ.20 వేల విలువైన పశుసంవర్ధక కిట్లు, రూ.30 వేల విలువైన తేనెటీ గల పెంపకం బాక్సులనులబ్ధిదారులకుఉచితంగా అందించినట్లు తెలి పారు. ఈ ఏడాదిజీవనోపాధి కార్యక్రమంకింద రూ. 25వేల విలువైన పశువుల ఇనుపకంచెలను లబ్ధిదారులకు అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం లో జిల్లా కమ్యూనిటీఆర్గనైజర్‌బి.విశ్వేశ్వర,సీఆర్‌పీగంగులప్ప,ఫీల్డ్‌అసిస్టెంట్లు వెంకటప్ప, భాస్కర, కమిటీ సభ్యులు, వంద మందికి పైగా వీఆర్జీ కూలీలు పాల్గొన్నారు.



# ఇంటింటికీ కార్యక్రమాన్ని మరింత బాగా చేయండి

- టీడీపీ శ్రేణులకు జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి సూచన
- పరిటాల శ్రీరామ్‌తో కలిసి పార్టీ నాయకులతో సమావేశం
- ధర్మవరంలో పార్టీ కార్యకలాపాలపై సమీక్ష



**ధర్మవరం ఆగస్టు 12 మనంన్యూస్ :** నియోజకవర్గంలో చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా, సమర్థంగా నిర్వహించాలని టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. బుధవారం ధర్మవరం టీడీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తీరును నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంనిర్వహణ,కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అయితే తక్కువ శాతంనమోదైన ప్రాంతాల్లో కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థలఎన్నికలుసమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు,కార్యకర్తలుసమన్వయంతో మరింత బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్తే పార్టీకి మరింత మంచి ఫలితాలు వస్తాయని పేర్కొ న్నారు. ధర్మవరంనియోజకవర్గంలో పార్టీ కార్యక్ర మాల నిర్వహణ, కార్యకర్తలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిటాల శ్రీరామ్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తేదేపా శ్రేణులు క్లస్టర్ ఇంచార్జ్ మహేష్‌చౌదరి, సుధాకర్,రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, మేకల రామాంజ నేయులు, భీమనేనివిజయసారథి,పురుషోత్తం గౌడ్,పాల్గొన్నారు.





# రత్నగిరిలో ఘనంగా టిడిపి డోర్ టూ డోర్

– హాజరైన టిడిపి క్లస్టర్ కన్వీనర్ గుండుమల చంద్రప్ప



**రొళ్ల,ఆగస్టు 12,మనంన్యూస్:** రొళ్ల మండలం,పంచాయతీ కేంద్రమైన రత్నగిరి పరిధిలోని 124 బూత్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మడకశిర క్లస్టర్ కో కన్వీనర్,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప హాజరయ్యారు.కూటమిప్రభుత్వం గతరెండేళ్లపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను తెలుగు తమ్ముళ్లు ఇంటింటా వెళ్లి పంపిణీ చేసారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని మై టిడిపియాప్‌లో నమోదుచేసి వాటి పరిష్కరానికి చర్యలు చేపట్టానున్నట్లు వారు ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రొళ్ల టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న,సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి,రొళ్ల మండలం టిడిపి క్లస్టర్ కోకన్వీనర్ గుడ్డుగురుకిమారుతి,టిడిపినాయకులునాగరాజు, రవికుమార్,స్థానిక నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# ఛత్రం శ్రీ తులసిదామ వృద్ధాశ్రమంనకు ఫ్రిడ్జ్ రిఫ్రిజేటర్ వితరణ

– దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆశ్రమం నిర్వాహకులు తిమ్మప్ప



**మడకశిర ఆగస్టు 12, మనంన్యూస్:** మడకశిర మండలం,ఛత్రం శ్రీ తులసి దామ వృద్ధాశ్రమం నకు మడకశిర మండలంసి.కొడిగేపల్లి గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త లు సురేష్ రెడ్డి, వినయ్ రెడ్డి,డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రం శ్రీ తులసిధామ వృద్ధాశ్రమంనందు ఫ్రిడ్జ్ (రిఫ్రిజిరేటర్)ను బహుకరించారని వృద్ధాశ్రమం నిర్వాహకులు తిమ్మప్ప,తనయుడు శివరామ కృష్ణ లు తెలిపారు. దాతలకు ఛత్రం శ్రీ తులసీదామవృద్ధాశ్రమం వ్యవస్థాపకులుతిమ్మప్పప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసారు.వారితో పాటు వారి కిటుంబ సభ్యులకు శ్రీ వేణుగోపాల సస్వామిఅన్ని విధాలుగా కాపాడాలని ఆశ్రమం నిర్వాహకులు ఆకాంక్షించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వ్యక్తులకు రూ 30 వేలు జరిమానా

– అగళి ఎస్ఐ రంగుడు యాదవ్



**అగళి,ఆగస్టు 12, మనంన్యూస్:** అగళి మండలంలో మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వ్యక్తులకు కలసి రూ 30వేలు జరిమాన విధించినట్లు అగళి ఎస్ఐ రంగుడు యాదవ్ తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకరులతో అయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీల్లో భాగంగా రోడ్డు పై వాహనాలను తనిఖీ చేస్తుండగాఅగలి పోలీసు స్టేషన్ పరిధి లో మద్యం సేవించి మోటార్ సైకిల్ నడిపిన అగలి మండలం, ఇరిగేపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన భూతరాజు, దేవరాజులు మద్యం సేవాయించి వాహనం నడుపుతూ పట్టు బద్ధరన్నారు. వారి మీద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వారిని బుధవారం మడకశిర జె ఎఫ్ సి ఎం కోర్టులో హాజరు పరచగా జడ్జి ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున ముగ్గురు వ్యక్తులకు రూ 30 వేలు జరిమానా విధించడం జరిగిందన్నారు. కావున మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని,మద్యం స్వవించి వాహనం నడుపుతూ పట్టుబడితే మాత్రం జరిమానాలు తప్పవని ఎస్ ఐ రంగుడు యాదవ్ హెచ్చరించారు.

# వేదవ్యాస జయంతిని అధికారికంగా నిర్వహించాలి

– మంత్రి కొల్లు రవీంద్రను కోరిన జశ్వంత్ వ్యాస్



**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** వేదవ్యాస మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాలు, మండలాల్లో వేదవ్యాస మహర్షి విగ్రహాలు ఏర్పాటు చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి అనంతపురం జిల్లా అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్ ప్రభుత్వాన్ని కోరారు. అమరావతిలోని సచివాలయంలో బుధవారం మంత్రి కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయాలకు ఆద్యుడైన మహర్షి వేదవ్యాసుడు ప్రపంచానికి మహాభారతం, భాగవతం, వేదాలు వంటి మహోన్నత గ్రంథాలను అందించిన మహనీయుడు అని, భారతీయ ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పలు నగరాలలో , మండలాలలో మహర్షి వేదవ్యాసుల వారి భవ్య విగ్రహాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం జరిగే వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆ రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. తద్వారా భారతీయ సంస్కృతి, వేద పరంపర పట్ల యువతలో అవగాహన పెం పొందడమే కాకుండా, మహర్షి వ్యాసుల గొప్పతనం తరతరాలకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. నూత నంగా మత్స్యకార జిల్లా అధ్యక్షులుగా ఎంపిక పట్ల జశ్వంత్ వ్యాస్‌ని అభినందించి మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.

# అవయవ దానంతో... ఆయువు పోద్దాం

- నేడు అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం
- కిమ్స్ సవీరా డా. వి. బదరినాథ్ రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 12, మనంన్యూస్ :** ప్రతి ఏడాది ఆగస్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం. ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా తన అవయవాలను దానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చు. అందుకే అవయవ దానాన్ని “మహాదానం”గా అభివర్ణిస్తారు. రాయలసీమ ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగుల సంఖ్య గణనీయంగాపెరుగుతోంది. అనంతపురం జిల్లాలో కూడా డయాలిసిస్‌పై ఆధారపడే రోగులు పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. వీరిలో చాలామందికి మూత్రపిండ మార్పిడి మాత్రమే శాశ్వత పరిష్కారం. అయితే దాతల కొరత కారణంగా అనేక మంది సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. మరణా నంతరం గుండె,కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, కంటి కార్నియా వంటి అనేక అవయవాలను దానంచేయవచ్చు.ఒక బ్రెయిన్ డెడ్ దాత ఎనిమిది మందికి పైగా ప్రాణాలను కాపాడగలడు. అలాగే కంటి దానం ద్వారా ఇద్దరికి చూపును అందించవచ్చు. ఇది ఒక కుటుంబం సమాజానికి అందించే అమూల్యమైన సేవ. అవయవ దానం గురించి ఇంకాఅనేక అపోహాలుఉన్నాయి. అవయవ దానం చేస్తే శరీరం వికృతమవుతుందని, అంత్యక్రి యలు సక్రమంగా జరగవని కొందరు భావిస్తారు. ఇవన్నీ అపోహాలే. వైద్య నిబంధనల ప్రకారం అత్యంత గౌరవంతో అవయవాలను సేకరిస్తారు. కుటుంబ సభ్యులు కోరుకున్న విధంగానే అంత్యక్రియలు నిర్వహించు కోవచ్చు. బ్రెయిన్ డెత్ అంటే మెదడు పూర్తిగా పని చేయడం ఆగిపోవడం. ఈ స్థితి తిరిగి సాధారణ స్థితికి రావడం సాధ్యం కాదు. అయితే కొంతసేపుగుండెస్పందనలు యంత్రాల సహాయంతో కొనసాగుతాయి. ఈ సమయంలో కుటుంబ సభ్యుల అనుమతితో అవయవ దానం చేయవచ్చు. ఇది చట్టబద్ధమైన, శాస్త్రీయంగా నిర్ధారిత ప్రక్రియ. అవయవ దానం కుటుంబ నిర్ణయం మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా. ప్రతి కుటుంబం ముందుగానే ఈ విషయంపై చర్చించాలి. దానం చేయాలనే సంకల్పాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. దాత కార్డు నమోదు చేసుకోవడం ద్వారా మన సంకల్పాన్ని అధికారికంగా నమోదు చేయవచ్చు.అనంతపురం, రాయలసీమ ప్రాంతాల్లో అవయవ దానం పట్ల అవగాహన పెరగడం అత్యంత అవసరం. పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య సంస్థలు కలిసి ప్రజల్లో చైతన్యం కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంది.



కిమ్స్ సవీరా, అనంతపురంలో అవయవ దానం, మూత్రపిండ మార్పిడి, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల నివారణపై నిరంతరం అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నాం. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవయవ దాన ప్రతిజ్ఞ చేయాలని కోరుతున్నాం.జీవించి ఉన్నప్పుడు రక్తదానం ప్రాణాలను కాపాడితే, మరణానంతరం అవయవదానంజీవితాలను కొనసాగిస్తుంది. మనం ఈ ప్రపంచాన్ని విడిచిపోయినా, మన అవయవాల ద్వారామరొకరిహృదయం కొట్టుకోవచ్చు, మరొకరి కళ్లలో వెలుగు నింపవచ్చు, మరొకరి జీవితంలో ఆశ నాటవచ్చు. ఈ ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ అవయవ దానం గురించి ఆలోచించి, కుటుంబంతో చర్చించి, మహాదానానికి ముందడుగు వేయాలి.

# హిందూపురం అర్బన్‌లో పొలం పిలుస్తుంది



**హిందూపురం,ఆగస్టు 12,మనంన్యూస్:** హిందూపురం అర్బన్ పరిధిలో బుధవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నట్లు మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది కలసి గ్రామంలో సాగు చేస్తున్న వివిధ పంటలను క్షేత్రస్థాయిలో సందర్శిం చి (ఫీల్డ్ విజిట్) పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంటల ప్రస్తుత స్థితిగతులు, సాగులో ఎదురవు తున్న సమస్యలను తెలుసుకుని అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలపై కలిగే ప్రభావాలు, వాటిని ఎదుర్కొనే యాజమాన్య పద్ధతులపై అధికారులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ తదితర అంశాలపై సాంకేతిక సూచనలు,సలహాలు నిచ్చారు. అనుకూల వాతావరణ పరిస్థితులు లేకపోవడం లేదా సమయానికి వర్షాలు కురవని సందర్భాల్లో రైతులునష్టాలనుతగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వివరించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవడం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల పంట నష్టపోయినప్పుడు రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్సు) ప్రాముఖ్యతను వివరించారు. అర్హత కలిగిన రైతులు నిర్ణీత గడువులో పంట బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. బిందు సేద్య పరికరాల వినియోగం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించ వచ్చని అధికారులు వివరించారు. బిందు సేద్యం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం, సాగు ఖర్చులను తగ్గించుకోవడం, పంట దిగుబడులను మెరుగుపరచుకోవడం వంటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. సెరికల్చర్ శాఖ ద్వారా పట్టు పరిశ్రమకు సంబంధించిన అంశాలు, పట్టు సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై కూడా రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఓ ఆదిశేషయ్య, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జ్ పల్లపు రాజేష్ బాబు,ఎఫ్ టి సి సురేష్ రైతులు పాల్గొన్నారు.

## పంటల బీమా గడువును సద్వినియోగం చేసుకోవాలి

– రైతులకు ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా సూచన



**ధర్మవరం జులై 12 మనం న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎం ఎఫ్‌బీవై) కింద వరి, మొక్కజొన్న, కంది, రాగులు, ఆముదం పంటలకు బీమా చేసుకునే గడువు ఈనెల 15వ తేదీ వరకు ఉందని మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎం. ముస్తఫా తెలిపారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కునుతూరు గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన జింకల శంకరయ్య మామిడి తోటలో ఏటీఎం మోడల్ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. మామిడి మొక్కలు చిన్న వయసులో ఉన్న సమయంలో వాటి మధ్య ఖాళీ స్థలాన్ని వినియోగించుకుని నిరంతర ఆదాయం పొందేలా కాలీఫ్లవర్,బీన్స్,కాకర, చామంతి తదితర తొమ్మిది రకాల పంటలను సాగు చేయ డాన్ని రైతులకు వివరించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముస్తఫా సూచించారు. విత్తనాలను పెల్లెటైజేషన్ చేసి పీఎండీఎస్ విధానంలో విత్తుకోవాలని తెలిపారు. దీనివల్ల వర్షాలు పడిన వెంటనే విత్తనాలు మొలకెత్తేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే వాలు ఎక్కువగా ఉన్న పొలాల్లో హాఫ్‌మూన్ మోడల్ విధానంలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవడం ద్వారా నేలలో తేమను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సేవా కేంద్ర సిబ్బంది చరిత, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది జయరాములు, రైతులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్-2026 జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

ఆరు క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు



**ధర్మవరం ఆగస్టు 12 మనం న్యూస్ :** భారతహాకీ దిగ్గజ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్–2026లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ధర్మవరంలో జరిగాయి. ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హాకీ, యోగా, బాస్కెట్‌బాల్, చెస్, అర్చరీ,బాక్సింగ్‌క్రీడాంశాల్లోఅండర్–17, అండర్–23 బాలబాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి పోటీల అనంతరం జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు సుమారు 500 మంది క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ రాజు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఎప్పుడు, ఎక్కడ నిర్వహించేది త్వరలో క్రీడాకారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీధర్మవరంనియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ కుమార్,జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి కిషోర్‌రాజు,





రాష్ట్ర హాకీ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్, డాక్టర్ వివేక్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమేశ్వరరెడ్డి,సీనియర్‌వ్యాయామ ఉపాధ్యాయుడు, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జి.అంజన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ, జ్ఞానసాయి హైస్కూల్ కరస్పాండెంట్ కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది, కోచ్‌లు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహద పడతాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానంలో ధర్మవరం చిన్నారుల కూచిపూడి ప్రదర్శన

ధర్మవరం మానస నృత్య కళాకేంద్రం శిష్య బృందం ప్రతిభ



**ధర్మవరం, ఆగస్టు 12, మనంన్యూస్ :** శ్రీశైలం దేవస్థానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళాకేంద్రం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. గురువు ఆర్. మానస ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రంగస్థల సకల వృత్తి కళాకారులసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిపోగు ఆనంద్, గుంతకల్లుకు చెందిన డాన్స్ మాస్టర్ మనోహర్ పాల్గొన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనను వీరు అభినందించారు. కార్యక్రమం అనంతరం శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో గురువు ఆర్. మానసనుసత్కరించారు. ప్రద ర్శనలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. దేవస్థానం అధికారులు, ప్రముఖుల చేతుల మీదుగా సత్కారం, ప్రశంసాపత్రాలు అందుకోవడం చిన్నారులు,వారితల్లిదండ్రుల్లో ఆనందం నింపింది.



కూచిపూడివంటిసంప్రదాయ కళలను చిన్నారులకు నేర్పిస్తూ, వారికి వేదికలపై ప్రదర్శించే అవకాశాలు కల్పిస్తున్న మానస నృత్య కళాకేంద్రం గురువు ఆర్. మానసను పలువురు అభినందించారు.

## ఆగస్టు 14న ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి



**ధర్మవరం, ఆగస్టు 12, మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈనెల 14న నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. పర్యటనలో భాగంగా ఉదయం 8.30 గంటలకు ధర్మవరం పట్టణంలోని పాండురంగస్వామి ఆలయంలో నిర్వహించే భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం 9 గంటలకు ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపీ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆసుపత్రిలో వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. అనంతరం ఉదయం 9.30 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశభక్తి, జాతీయ ఐక్యత, త్రివర్ణ పతాకంపై గౌరవాన్ని ప్రజల్లో మరింత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధర్మవరం కాలేజీ గ్రౌండ్ నుంచి గాంధీ సర్కిల్ వరకు జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు.

## ఎనఎంఎంఎస్ ఫలితాల్లో నూతిమడుగు విద్యార్థుల విజయదుందుభి

– ఐదు మంది జెడ్పీహెచఎస్ విద్యార్థుల ఎంపిక



అశ్విత్ కుమార్ | రిషిక్ ధావన్ | నిహాస్ యాదవ్ | నిహారిక | జాహ్నవి

**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎనఎంఎంఎస్) పరీక్షలో నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఐదు మంది విద్యార్థులు ఎంపికై రికార్డు సృష్టించారు. కంబదూరు మండలంలో ఆరు మంది విద్యార్థులు ఎంపికవగా, ఒక్క నూతిమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులే ఐదు మందిఎంపికకావడం నూతిమడుగు జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలకే కాకుండా మండలానికే గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు ఉమాపతి, మదన్‌మోహన్,నూతిమడుగు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖరరెడ్డి,ఉపాధ్యాయబృందం, గ్రామస్తులుకొనియాడారు. ఈ ప్రతిభా స్కాలర్షిప్‌కి ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున నాలుగేళ్లపాటువస్తుందనిప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఎనఎంఎంఎస్‌కి ఎంపికైన విద్యార్థులు అశ్విత్ కుమార్, దాసరి నిహాస్ యాదవ్, ఋషిక్ ధవన్, నిహారిక, జాహ్నవిలను మండల విద్యాశాఖ అధికారులు ఉమాపతి, మదన్‌మోహన్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు.

## టీడీపీ కార్యకర్త చల్లా నాగరాజుకు అభినందనల వెల్లువ

**గార్లదిన్నె, ఆగస్టు 12 మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారాలోకేష్ నుంచి అభినందనలుఅందుకున్న టీడీపీకార్యకర్త చల్లా నాగరాజును జిల్లాటీడీపీఅధ్యక్షుడు పూలనాగరాజు, ఎమ్మెల్యే బండారుశ్రావణి, గుంతకల్‌ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అభినందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, మైటీడీపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చల్లా నాగరాజు చేస్తున్న కృషిని నాయకులుప్రశంసించారు. పార్టీ కోసంఅంకితభావంతోపనిచేస్తున్న కార్యకర్తల నుఅధిష్ఠానం గుర్తించి అభినందించడం సంతోషకరమన్నారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ, ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలోకార్యకర్తల పాత్ర కీలకమనితెలిపారు. చల్లానాగరాజు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



# హత్య కేసును 48 గంటల్లో ఛేదించిన ధర్మవరం పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్టు.. వాహనాలు, సెల్‌ఫోన్లు, బండరాయి స్వాధీనం



**ధర్మవరం ఆగస్టు 12 మనంన్యూస్ :** హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ధర్మవరం డీఎస్పీ జగన్నాథరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కేసు వివరాలను బుధవారం ధర్మవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ జగన్నాథరాజు, ధర్మవరం 1వ పట్టణ సీఐ వి.రెడ్డెప్ప వెల్లడించారు. ఆగస్టు 9న ధర్మవరం 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో ఓబుల నాయనిపల్లి గ్రామానికి చెందిన గడిపూడి గంగాధర్ నాయుడు (42), బాల చరణ్‌కుమార్ (28), గుజ్జల గంగాధర్ అలియాస్ ఎరికిల గంగాధర్ (35)ను ఆగస్టు 11న గొల్లపల్లివంక బ్రిడ్జి సమీపంలోని ధర్మవరం–చిగిచెర్ల రహదారిపై అరెస్టు చేసినట్లు తెలిపారు.వ్యక్తిగత విభేదాలే కారణం...మృతుడు దాసరి శ్రీనివాసులు, ప్రధాన నిందితుడు గడిపూడి గంగాధర్‌నాయుడు చిన్ననాటి స్నేహితులని, ఒకే గ్రామానికి చెందినవారని డీఎస్పీ తెలిపారు. ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీలో కొనసాగు తున్నప్పటికీ కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. మృతుడి వాహనాన్ని గంగాధర్‌నాయుడు గతంలో తీసుకెళ్లి ప్రమాదానికి గురిచేసిన అనంతరం మరమ్మతులు చేయించి తిరిగి ఇవ్వకపోవడం, డబ్బుల వ్యవహారాలు, రాజకీయంగా తనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్న భావన తదితర కారణాలతో విభేదాలు ఏర్పడినట్లు పేర్కొన్నారు.తన కదలికలపై శ్రీనివాసులు ఇతరులను ఆరా తీస్తున్నారనే అనుమానం కూడా గంగాధర్‌నాయుడిలో పెరిగినట్లు తెలిపారు. దీంతో తన అనుచరులైన బాల చరణ్‌కుమార్, గుజ్జల గంగాధర్‌లతో కలిసి హత్యకు పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు.చెరువు వద్ద హత్య...ఆగస్టు 7న ఎంఆర్‌ఓ కార్యాలయంఎదుట జరిగిన ధర్నాలో గంగాధర్‌నాయుడు, శ్రీనివాసులు కలిసి పాల్గొన్నారని డీఎస్పీ చెప్పారు. అనంతరం ఇద్దరూ మద్యం సేవించి సంగమేశ్వర గ్రామం వైపు రైల్వే ట్రాక్ సమీపంలోని షెడ్డులో భోజనం చేశారన్నారు. ఆ తర్వాత గంగాధర్‌నాయుడి థార్ వాహనంలో శ్రీనివాసులను ధర్మవరం పట్టణ చెరువు కట్ట వద్ద రెండో మరవ ప్రాంతానికి తీసుకెళ్లినట్లు తెలిపారు.మధ్యరాత్రి సమయంలో శ్రీనివాసులకు మద్యం తాగించి, కర్రతో వెనుక నుంచి దాడి చేశారని, కిందపడిన అనంతరం బండరాయితో తలపై కొట్టినట్లు నిందితుల వాంగ్మూలంలో వెల్లడైందన్నారు. శ్రీనివాసులు మృతి చెందిన అనంతరం మృతదేహాన్ని చెరువులో పడవేసి నేరాన్ని దాచేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు.కీలక ఆధారాలు స్వాధీనం...నిందితుల నుంచి మహీంద్రా థార్ రాక్స్, బజాజ్ పల్సర్ 150 డీటీఎస్-ఐ ద్విచక్ర వాహనం, ఒక ఐక్యూ ఆండ్రాయిడ్ ఫోన్, రెండు రెడ్‌మీ సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల వాంగ్మూలం మేరకు ధర్మవరం చెరువు రెండో మరవ ప్రాంతం నుంచి హత్యకు ఉపయోగించినట్లు గుర్తించిన బండరాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రధాన నిందితుడు నేర సమయంలో ధరించినట్లు తెలిపిన రక్తపు మరకలున్న దుస్తులను కూడా సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.నేరచరిత్ర ఉన్న ప్రధాన నిందితుడు...ప్రధాన నిందితుడు గడిపూడి గంగాధర్‌నాయుడిపై గతంలో ధర్మవరం రూరల్ పోలీస్‌స్టేషన్‌తోపాటు ఇతర స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. ధర్మవరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనకు రౌడీ హిస్టరీ షీట్ నంబర్158ఉన్నట్లు వెల్లడించారు. హత్య, హత్యాయత్నం, దాడి, బెదిరింపులు, ఆయుధాల చట్టం తదితర కేసులు ఆయనపై నమోదైనట్లు తెలిపారు.

మరో నిందితుడు బాల చరణ్‌కుమార్‌పై కూడా ధర్మవరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గతంలో కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.ప్రత్యేక బృందాలతో దర్యాప్తు... జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ



జగన్నాథరాజు పర్యవేక్షణలో ధర్మవరం 1వ పట్టణ సీఐ వి.రెడ్డెప్ప, 2వ పట్టణ సీఐ జయనాయక్, రూరల్ సీఐ ప్రభాకర్‌గౌడ్, రామగిరి సర్కిల్ సీఐ అలీ, సబ్-డివిజనల్ ఎస్‌ఐలు,క్రైమ్‌సిబ్బందిసమన్వయంతో దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఇంటెలిజెన్స్ నుంచి అందిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టడంతో నిందితులను త్వరగా పట్టుకున్నామన్నారు. ప్రజల భద్రతే ధ్యేయం...ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నేరాల నియంత్రణ, నేరస్తులపై చట్టపరమైన చర్యలు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంలో ధర్మవరం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని డీఎస్పీ జగన్నాథరాజు తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కేసును తక్కువ సమయంలో ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో సమన్వయంతో పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించినట్లు పోలీసులు తెలిపారు.

## బ్రాహ్మణపల్లి ఇస్తేమా ఏర్పాట్లపై మంత్రి సవితతో ముస్లిం మైనార్టీ నాయకుల భేటీ

### ఇస్తేమా ఏర్పాట్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం: మంత్రి సవిత



**పెనుకొండ ఆగస్టు 12 మనంన్యూస్** : నవంబర్ 27,28 తేదీల్లో సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించనున్న ఇస్తేమా కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మను ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి చర్చించారు.ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లకు సహకరించాలని మైనార్టీనాయకులు మంత్రిసవితమ్మనుకోరారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లపై మంత్రితో వివరించారు.మైనార్టీ నాయకుల విజ్ఞప్తిపై మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఇస్తేమా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు.మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించడంపై ముస్లిం మైనార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇస్తేమా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.



## పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**పెనుకొండ ఆగస్టు 12 మనం న్యూస్ :** పెనుకొండలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఏశ్యాం ప్రసాద్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాలను నేరుగా పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించి వైద్యాధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగం, ఇన్-పేషెంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, డయాగ్నోస్టిక్ ల్యాబ్, ఫార్మసీ మరియు రికార్డులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా, మందులు ఉచితంగా ఇస్తున్నారా అని ఆరా తీశారు. డాక్టర్లు, వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు.ఆసుపత్రి ఆవరణం, వార్డులు శానిటేషన్ నిరంతరం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర మందులు మరియు ఇంజెక్షన్లు నిరంతరం అందుబాటులో ఉంచాలని, బయటకు రాయకూడదని స్పష్టం చేశారు.ఆసుపత్రిలోని సేవలు, నిర్వహణలో పలు లోపాలను గుర్తించి, వాటిని తక్షణమే పునరుద్ధరించాలని జిల్లా ఆసు పత్రులసమన్వయ అధికారి డిసిహెచ్ఎస్ కు మెమోజారీచేశారు.ఆసుపత్రి వాతావరణం, రోగుల సేవల నాణ్యత పెంపొందించేందుకు క్రింది చర్యలు తక్షణమే చేపట్టాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు.ఆసుపత్రి గదులు మరియు అంతర్గత భాగాలకు అవసరమైన మెరుగైన పెయింటింగ్ పనులు చేపట్టి, పరిశుభ్రతను పాటించాలని, వార్డులు, కారిడార్లు మరియు ఇతర ముఖ్యమైన విభాగాలలో సరైన నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయాలని, అత్యవసర ప్రసూతి, నవజాత శిశు సంరక్షణ సేవల కోసం సిమాంక్ కేంద్రాన్ని అవసరమైన మౌలిక వసతులు మరియు





సిబ్బందితోతక్షణమేఅందుబాటులోకి తేవాలన్నారు. వైద్యులకు తగిన పని వాతావరణం ప్రత్యేక గదులు కేటాయించి, రోగుల సౌకర్యార్థం పేరు, హోదాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలి.ఎక్స్-రే సేవలు నిరంతరాయంగా అందేందుకు అవసరమైన 3 ఎక్స్-రే క్యాసెట్లను వెంటనే కొనుగోలు చేయాలని,ఉపయోగంలో లేని 104 అంబులెన్స్‌కు అవసరమైన మరమ్మత్తులు చేయించి, నిబంధనల ప్రకారం దానిని " మహాప్రస్థానం వాహనంగా వినియోగించేలాచర్యలు తీసుకోవాలని, ఈ పనులన్నిటినీ ఆసుపత్రిలోని అందుబాటులో ఉన్న నిధులతోతక్షణమే పూర్తిచేసి,ఫోటో ఆధారాలతో కూడిన నివేదికనుజిల్లా కలెక్టర్‌కి సమర్పించాలని డీసీహెచ్ ఎస్‌కుఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,పెనుకొండ తహసీల్దార్ స్వాతి, డిసిహెచ్ఎస్ మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుకొండ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెనుకొండ ఆగస్టు12 మనం న్యూస్ :** పెనుకొండ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కార ప్రక్రియ, మరియు వివిధ రెవెన్యూ రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే వినతులు, సమస్యలనునిర్దేశిత గడువులోగానాణ్యతతో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రీ-సర్వే, భూ రికార్డుల ప్రక్షాళన, ఇతర రెవెన్యూ సేవల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్, మీ-సేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతి,



పెండింగ్ ఫైళ్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,తహసీల్దార్ స్వాతి,మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 48లో మోహన్ మార్క్ !

■ డివిజన్లో టీడీపి గెలుపుకు లైన్ క్లియర్ ■ అభివృద్ధిని చూసి జనం ఆనందం ■ వైసిపికి ముకుమ్మడిగా పలువురు రాజీనామా



**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 48వ డివిజన్లో టిడిపి ఇన్చార్జ్ మోహన్ తన మార్కు వేసుకుంటు న్నాడు. అదే డివిజన్లోని వైసిపి పార్టీ స్పష్టమైన ప్రజాధరణ కోల్పోతున్నట్లు కనబడుతుంది. ఆ డివిజన్‌కు సంబంధించిన మాజీ కార్పొరేటర్ శ్రీని వాసులు, ఆయన సోదరుడు ఆ ప్రాంతంలో అభివృద్ధి కంటే అవినీతి ఆరో పణలు అధికంగా రావడం, డివిజన్ అభివృద్ధిలో పెద్దగా మార్పు తీసుకు రాకపోవడంతో ఆ డివిజన్ వైసిపి అధ్యక్షుడు సంఘాల సురేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరి పార్టీకి దూరంగా ఉంటున్నట్లు రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ డివిజన్లో అభివృద్ధి చూపనీ కారణంగా జనంలో తిరగలేక ఇబ్బంది పడ్డామని, ప్రస్తుత టిడిపి పార్టీకి చెందిన ఇంచార్జ్ శరవేగంతో డివిజన్లో ఏ లాభం ఆశించకుండా అభివృద్ధి పనులు చేస్తూ ఉండడాన్ని జనం ఆసక్తిగా తిలకిస్తున్నారని, 30 ఏళ్ల నడిమి వంక పూడికతీత పనులతో అన్ని వర్గాల్లో సంతృప్తి నింపి రికార్డు సృష్టించారని జనం మాట్లాడుకోవడం కనిపించింది అన్నారు. ఏ విధంగా తీసుకున్న పోటీ తత్వం లేకుండా టికెట్ వస్తే మోహన్ గెలుపు చాలా సులుభమని చెప్పకనే చెప్పుకొచ్చారు.. పార్టీకి 48 డివిజన్ ముఖ్యుల రాజీనామా... వైసీపీ 48వ డివిజన్ అధ్యక్షుడు సంఘాల సురేష్, వైసీపీ సోషల్ మీడియా వింగ్ ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులుపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. 48వ డివిజన్‌లో ఆయన వ్యవహరించిన తీరుతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, అక్రమ వసూళ్లు, రేషన్ షాపుల వ్యవహారాల్లో అక్రమాలు, స్థల ఆక్రమణలు, మరువంక పూడికతీత పనుల్లో అక్రమ వాటాలు వంటి అనేక అంశాలపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అనంతపురం నగరంలో ఎప్పుడెప్పుడు వర్షాలు పడతాయా రజక నగర్ కాలనీ ఎప్పుడెప్పుడు మునుగుతుందా సేవ చేసినట్టు నటించి అక్రమ బిల్లులు చేయించుకొని వాటాలు పంచుకుందాం అని ప్రయత్నించే వ్యక్తి శ్రీనివాసులని అలాగే ,ఆర్కే నగర్ లోని రోడ్డు విషయంలో అధికారులు రోడ్డు వేయుటకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తే వేయకుండా అడ్డుపడి అక్కడ అక్రమ వసూలు చేసింది నిజం కాదా... ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాలకు పెయింటింగ్ చేస్తున్న ఒక పెయింటర్‌ని నా మామూలు నాకు ఇవ్వకుంటే నీ పెయింటింగ్ పనులు ఆపేస్తా అని బెదిరించడం నిజం కాదా.. ఒక స్థలం విషయంలో 40 లక్షలు నువ్వు తిన్నది నిజం కదా.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని ఇవన్నీ పక్క ఆధారాలతో నిరూపించడానికి రెడీగా ఉన్నామన్నారు. మేము ఉత్తుత్తి ఆరోపణలు చేసే రకం కాదు. మేము చేసిన ప్రతి ఆరోపణకు మా వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయి. అవసరమైతే వాటిని బయటపెట్టి నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాం" అంటూ వారు ఘాటుగా స్పందించారు. అలాగే రజకనగర్ కాలనీ ముంపు సమస్య, ఆర్కే నగర్ రోడ్డు సమస్య, ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల పెయింటింగ్ పనులకు సంబం ధించిన వ్యవహారాల్లో కూడా శ్రీనివాసులుపై వారు పలు ఆరోపణలు చేశారు. వీటిపై కూడా ఆధారాలతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా 30 ఏళ్లుగా పరిష్కారం కాని మరువంక సమస్యకు శాశ్వత పరి ష్కారం చూపేందుకు, ఆర్కే నగర్‌లో రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు టీడీపీప్రభుత్వం, టిడిపినాయకులుచర్యలుచేపడుతున్న సమయంలో అభివృద్ధికి అడ్డుపడే రాజకీయాలు చేయడం తమకు ఇష్టం లేదని వారు స్పష్టం చేశారు.' 'ప్రజల అభివృద్ధిలో మేము కూడా భాగస్వాములం కావాలనుకుంటున్నాం. ప్రజలకు ఉపయోగపడే పనులను అడ్డుకోవడం కాదు... అభివృద్ధికి సహకరి ంచడమే మా లక్ష్యం" అని వారు పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో వైసీపీ సోషల్ మీడియా వింగ్ ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, యువజన విభాగంఅధికారప్రతినిధి విష్ణు,మంగళచందు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గార్లదిన్నె ఆదర్శ పాఠశాల విద్యార్థినులు



**గార్లదిన్నె, ఆగస్టు 12 మనంన్యూస్ :** బుధవారం అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో గార్లదిన్నె ఆదర్శ పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు అని పిఈటి వెంకటేష్ పేర్కొన్నారు. అండర్-23 విభాగంలో నిర్వహించిన కబడ్డీ, బాక్సింగ్ పోటీల్లోప్రతిభ కనబరిచిఇద్దరువిద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. అండర్-23 బాలికల కబడ్డీ విభాగంలో రేవతి, బాక్సింగ్ అండర్-23 విభాగంలో దివ్య నందిని రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వీరిద్దరూ త్వరలో తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ నెల 21 నుంచి 25వ తేదీ మధ్య తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైనవిద్యార్థినులనుపాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## సమస్యలపై టీడీపీ సమావేశం



**ఆత్మకూరు ఆగస్టు 12 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులో టిడిపి పార్టీ కార్యాలయంలో నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు గ్రామంలోని సమస్యలు ప్రధాన రహదారిలో కెనరా బ్యాంక్ సమీపన రోడ్డులో వర్షపు నీరు అధికంగా నిలబడి వాహనదారులకు ప్రజలకు అసౌకర్యంగా మారిందని పరిష్కరించాలన్నారు అప్పర్ పెన్నార్ హంద్రీనీవా కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలని తెలిపారు అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించాలని తెలిపారు ఈ సమస్యలను యాప్ లో అప్లోడ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు కొత్తపల్లి హనుమప్ప కందుల ఓబుల పతి రాందాసు మూడిండ్ల ఆదెప్ప బాబా మూడిండ్ల వెంకటేష్ మజ్జిగ అశోక్ వడ్డే వసూరన్న హరి మంద హక్కులన్నా దొడగట్ట సుధాకర్ దుబ్బ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హశ్వితకు ఎన్ఎంఎస్ స్కాలర్ షిప్



**బెలుగుప్ప ఆగస్టు 12 మనంన్యూస్ :** మండల కేంద్రంలోనీ ఉన్నత పాఠ శాల యందు 9తరగతి చదువుతున్న హస్విత ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్‌కు సెలెక్ట్ అయినట్లు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వెంకటప్రసాద్ తెలిపారు. ఈ విద్యార్థిని తండ్రిదొడ్లో రుద్రయ్య ఉన్నత పాఠశాల చైర్మన్‌గా ఉన్నారని ఆయన తెలిపారు. ఈసందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ అమ్మాయినిఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించి కాంపిటేషన్ పరీక్షల్లో తమ సత్తా చాటాలని వారు తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా అనంతవాసి



**అనంతపురం, ఆగస్టు 12 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్.సుబ్బర రామకృష్ణ ని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ తమామి అన్సారి రెండవసారి రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ పదవిని రాష్ట్ర డైరెక్టర్ ఆఫీసువిద్యాభవన్అమరావతి లో నిర్వర్తిస్తారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్రంలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరూహర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా కు చెందిన డాక్టర్ సుబ్బర రామకృష్ణ ని నియమించడం పట్లఅనంతపురంజిల్లాలోని క్రీడాభిమానులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## తనజీవిత భాగస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అంబిక



**అనంతపురం ఆగస్టు 12 మనం న్యూస్ :** అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీ నారాయణ జీవిత భాగస్వామి అయిన శ్యామల దేవి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎంపీ అంబిక ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పాడు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ కష్టాలకు కుంగిపోకుండా సుఖాలకు పొంగిపోకుండా చిరునవ్వుతో జీవితంలోని ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరిస్తూ..,అనునిత్యం తోడూ నీడగా నిలుస్తూ.., కుటుంబ బాధ్యతలను కలసిమెలసి పంచుకుంటూ, ప్రేమ, నమ్మకం, బాధ్యతలకు ప్రతిరూపంగా నా జీవితంలో తోడుగా నిలిచిన నా సతీమణి శ్రీమతి శ్యామలాదేవికి హృద యపూర్వకజన్మదినశుభాకాంక్షలు. భగ వంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని, ఆయురా రోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో నిండిన జీవితం మీకు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని తన ప్రకటనలో తెలియజేశాడు.

## డ్రగ్స్, హెచ్ఐవీపై యువతకు అవగాహన కల్పించాలి

అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**ధర్మవరం, ఆగస్టు 12, మనంన్యూస్ :** యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ధర్మవరం 2వ పట్టణ సీఐ జయనాయక్ సూచించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శక్తి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఐఈసీ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. హెచ్ఐవీ, డ్రగ్స్, ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యసనాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 12 నుంచి అక్టోబరు 12 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మాన్ని సీఐ జయనాయక్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌నాయక్, ఎస్ఐ వీరేశ్, కళాశాల ప్రిన్సిపాల్ జె.వి.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున, ప్రభుత్వ న్యాయవాది బాలకుమారి, కౌన్సిలర్ వనమాల, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్‌కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణమ్మ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ జయనాయక్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో దీర్ఘకాలిక మార్పు తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. డ్రగ్స్, ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా ఎదురయ్యే పరిణామాలను ప్రభుత్వ న్యాయవాది బాలకుమారి వివరించారు. హెచ్ఐవీపై అపోహలను తొలగించి వ్యాధి నివారణ, చికిత్స, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఐఈసీ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్‌కుమార్, కౌన్సిలర్ వనమాల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రారంభించిన రిస్క్ అసెస్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని, ఇటువంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణమ్మ, జయలక్ష్మి, సుమలత, సరస్వతి, వంశీ, లోకేష్, ఇతర సిబ్బంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రాయదుర్గంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



– యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి...వైద్యాధికారులు

**రాయదుర్గం, ఆగస్టు 12 మనంన్యూస్** : అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గం ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విస్తృతఅవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు, అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనల మేరకు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ, ఏరియా ఆసుపత్రి, వెంకటేశ్వర ప్రైవేట్ కళాశాల విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మెర్సీ జ్ఞానసుధ, మెడికల్ ఆఫీసర్ ఉమామహేష్ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఆసుపత్రి నుంచి వినాయక సర్కిల్ వరకు విద్యార్థులు ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినాయక సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసి హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు.ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు నిర్వహించే రెండు నెలల ఐఈసీ (ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్)లో భాగంగా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, ఎలా సంక్రమించదు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌తో పాటు ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్ఐవీ సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందుబాటులోఉన్నాయని,మరిన్ని వివరాలకుటోల్‌ఫ్రీనంబర్ 1097ను సంప్రదించవచ్చునితెలిపారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ చట్టం–2017పై కూడా అవగాహన కల్పించారు. అనంతరం ఐఈసీ స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్, అకౌంటెంట్ లోకేష్, ఏఎన్ఎం నాగమణి, హెడ్ నర్స్ మెర్సీ, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ శ్రీకాంత్, శ్రీనివాసులు, సురేష్, శశికళ, ఔట్‌రీచ్ వర్కర్లు, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, ఏరియా ఆసుపత్రి ఏఎన్ఎంలు, ఎస్‌సీ 2.0 సిబ్బంది శివన్న, వెంకటేశ్వర ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# వీబీ-జీ రామ్-జీ 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం



ఎంపీడీవో కుళ్లాయి స్వామి ఎంపీపీ నారాయణరెడ్డి

**కూడేరు ఆగస్టు 12 మనంన్యూస్** : మండలంలోని అన్నిగ్రామపంచాయతీలలో పంచసమ్మేళన్కార్యక్రమంలో భాగంగా వీబీ–జీ రామ్–జీ 2025 చట్టంపై ప్రజలకు, కూలీలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో కుళాయి స్వామి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధితగ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీ–జీ రామ్–జీ పథకాన్ని గ్రామపంచాయతీలలో అమలు చేసే విధానం, చేపట్టాల్సిన సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు, జీవనోపాధి కల్పన, నీటి సంరక్షణ తదితర అంశాలపై అధికారులు, సిబ్బ ందికి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగు పరచడంతో పాటు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి పథకాన్ని సమర్థవం తంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుళాయి స్వామి, ఎంపీపీ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో జిలాన్ బాషా, ఏపీవో పోలేరయ్య, పీఆర్‌జేఈ రమణయ్య, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు, ఎంఈవో గౌస్, వివిధ గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, ఉపాధి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు వివరాలను నమోదు చేసుకోవాలి : అగలి ఏఓ నాగరాజు



**అగళి,ఆగస్టు 12,మనంన్యూస్:** మండలంలోని ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా అగళి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంటవేసిన రైతులు ఈ పంట నమోదును ఈ నెల 15 లోపు ప్రధానమంత్రి పంటల బీమా చేసుకోవాలన్నారు. ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులే స్వయంగా ఈ పంట నమోదు చేసుకోవచ్చున్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రావుడి,ఇనగలూరు గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రీ , ఈ పంట నమోదు, పంటల బీమా,ఏపీ ఎయిమ్స్ యాప్ రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 15 లోపు మొక్కజొన్న,రాగి, కంది,ఆముదం వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద బీమా చేసు కోవాలన్నారు. మండలంలో దాదాపు ఇప్పటి దాకా 5610 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఫార్మర్ ఐడి పెండింగ్ ఉన్న రైతుల వివరాలు రైతు సేవా కేంద్రాల దగ్గర అందుబాటులో ఉన్నాయని భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి వాళ్ళ పట్టాదారు పాసుపుస్తకం, 1 బి ,ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఉండే ఫోన్ తీసుకొని వెళ్లి ఆధార్ ఓటిపి లేదా బయోమెట్రిక్ ద్వారా కానీ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్నట్లయితే రైతుకు 11 సంఖ్యలు ఉన్నటువంటి విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంద న్నారు. ఇది రాబోయే రోజులలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పడాలన్నా,రైతులకు సంబంధించినటువంటి ఎరువులు, విత్తనాలు,పంట నమోదు, యంత్ర పరికరాలు, బ్యాంకు ఋణాలు, రైతులువివిధప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్ ఐడి కచ్చితంగా ఉండాలన్నారు. కాబట్టి పెండింగ్ ఉన్న రైతులందరూ కూడా త్వరగా నమోదు చేసుకో వాల్సిందిగా అయన తెలిపారు,ఈ పంట నమోదు చేసుకోవాలని, ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆ యాప్ ద్వారా కూడా రైతులే స్వయంగా 30 రోజులు దాటిన పంటనరైతు అతని పొలంలోనే ఉండి ఈ పంట నమోదు కూడా చేసుకోవచ్చన్నారు. రాగి, వేరుశనగ పొలాలను రైతులతో కలిసి సందర్శించి పెల్లెటైజేషన్ చేసిన విత్తనాలను పియండియస్ ద్వారా రైతులు పొలాలలో వేసుకోవాలని యూరియా,మిగతా ఎరువుల వాడకాన్ని తగ్గించి అవసరమైన వరకు మాత్రమే వాడాలని మండలవ్యవసాయ అధికారినాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో రాయదుర్గం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

13 మంది విద్యార్థులు అర్హత.. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల అభినందనలు

**రాయదుర్గం, ఆగస్టు 12 మనం న్యూస్ :**

పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 2025 ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్–కమ్–మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఆగస్టు 11న విడుదలైన ఫలితాల్లో పాఠశాలకుచెందిన 13మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారు. ఎనిమిదో తరగతికి చెందిన మొత్తం 70 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 13 మంది అర్హత సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. అర్హత పొందిన విద్యార్థులకు కేంద్రప్రభుత్వంద్వారాసంవత్సరానికి రూ.12,000 చొప్పున స్కాలర్‌షిప్ అందుతుంది. తొమ్మిదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఈ స్కాలర్‌షిప్ కొనసాగుతుంది. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో సోషల్ స్టడీస్, జనరల్ సైన్స్, మ్యాథమెటిక్స్, రీజనింగ్, ఆప్టిట్యూడ్ తదితర అంశాలపై ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఉంటాయి. ప్రతిభ, ఆర్థిక పరిస్థితులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేస్తారు. అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్, ఉపాధ్యాయులుఅభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో




విద్యలోమరింత రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఎన్ఎంఎంఎస్‌కు అర్హత సాధించిన విద్యార్థులు వివరాలు ఇలా, సి.సుదీప్, డి.రితిక, కె.దీక్షిత, కె.ఎస్.కె. మహమ్మద్ ఫహీమ్, జి.వి.మోక్షిత్, బి.ధృవవంత్, బి.రక్షిత, బి.ఆర్. ధీరజ్, బి.లలిత శ్రీ, కె.కిరణ్‌కుమార్, బి.వంశీ, ఎం.సంతోష్, పి.జానీ.పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు యూ డైస్ ప్లస్‌పై అవగాహన




**చిలమత్తూరు, ఆగస్ట్ 12, మనంన్యూస్** : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూ డైస్ ప్లస్ కోడ్ పై స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండల విద్యాశాఖా అధికారులు అవగాహనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్ఈఓ 1 హనుమంతరెడ్డి, ఎమ్ఈఓ 2, సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల రికార్థుల నిర్వహనపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, మౌలిక వసతులైన గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సమాచారం ఏ విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలో సూచించారు. పాఠశాలలకు మంజూరయ్యే నిధుల వివరాలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు మరియు విద్యా ప్రణాళికలకు సంబంధించిన వివరాలు ఎలా నమోదు చేయాలో వివరించారు. పాఠశాలను పరిసర గ్రామానికి అనుసంధానించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత, ఆదర్శ, ఇతర ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ హియరింగ్, అభ్యంతరాలపై ప్రత్యేక డ్రైవ్

– రూరల్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్ ఉదయ్ భాస్కర్



**అనంతపురం రూరల్, ఆగస్టు 12, మనంన్యూస్** : ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ డిస్క్రెపెన్సీ, అనామలీ కేసులకు సంబంధించి జారీ చేసిన నోటీసులపై హియరింగ్, అభ్యంతరాల స్వీకరణకు అనంతపురం రూరల్ మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రూరల్ మండల తహసీల్దార్, ఏఈఆర్ఓ ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన చియ్యేడు, పూలకుంట, కందుకూరు సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి అభ్యంతరాలు, సంబంధిత వివరాలను అధికారులు స్వీకరించారు. రికార్డులను పరిశీలించి అర్హత కలిగిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియ, హియరింగ్‌లు, అభ్యంతరాల స్వీకరణ తీరును పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.



## ఓటర్ల అభ్యర్థనలు, అభ్యంతరాలపై సమీక్ష



**కణేకల్ ఆగష్టు 12 మనం న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ -2026) ప్రక్రియలో భాగంగా 148-రాయదుర్గం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని కణేకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, హియరింగ్‌లు, అభ్యర్థనలు, అభ్యంతరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఈఆర్ఓ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలనుపరిశీలించారు.ఓటర్లజాబితాలో పేర్లకు సంబంధించి వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల పేర్లు జాబితాలో సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోబడతాయని, అర్హులైన వారి పేర్లను ఎట్టి పరిస్థితి ల్లో తొలగి పోవని అందులో ఎటువంటి అపోహ వద్దని ఓటర్ల కు సూచించారు. అలాగే ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై చేపట్టిన హియరింగ్ ప్రక్రియ, అందిన అభ్యంతరాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యంఇవ్వాలని, ప్రతిఅభ్యర్థననునిబంధనలప్రకారంక్షుణ్ణంగా పరిశీలించాలని ఏఈఆర్ఓ శంకర్‌రెడ్డి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల మేరకు సరిదిద్దేలా చర్యలు చేపట్టబోతున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి రూరల్ ఆగష్టు 12 మనంన్యూస్:** పట్టణంలోనికదిరి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ నారాయణ సతీమణి కృష్ణవేణి బుధవారం మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారి నివాసానికి వెళ్లి మృతురాలు కృష్ణవేణి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం మృతురాలు కృష్ణవేణి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.



## సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ముందస్తుగా అన్ని ఏర్పాటు చేసుకోవాలి



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 12 మనంన్యూస్ :**
అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఏపీఈడిబి ) ఆధ్వర్యంలో సిఐఐ (కాన్ఫడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ ) పార్టనర్షిప్ సుమ్మిట్ - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించబో తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, ఎన్టీఆర్ ఆడిటోరియం వద్ద ముందస్తుగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేఎన్టీయూలో ఆడిటోరియం వద్ద, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ముందుగానే పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకి అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలనుప్రదర్శించడం, పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం, మరియు ప్రాంతీయ ఎంఎస్ఎంఈలు మరియు పరిశ్రమలను జాతీయ మరియు ప్రపంచ భాగస్వాములతో అనుసంధానించడం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ దిలీప్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో డా.ఆర్ హఫీజ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

- అక్టోబర్ 23వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ
- జేఎన్టీయూలో ముందస్తుగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## ఎస్ఎస్ ట్యాంకుకు హెచ్ఎల్సి జలాలు...రాయదుర్గం ప్రజలకు తీపికబురు!



**రాయదుర్గం ఆగష్టు 12 మనం న్యూస్ :** హెచ్ఎల్సీ కాలువలోకి చేరుతున్న నీరు.. యంత్రాలతో ఎస్ఎస్ ట్యాంక్‌కు తరలింపు మరో వారం రోజుల్లో గతంలో మాదిరిగానే నీటి సరఫరా : మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి. నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాయదుర్గం పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు తీపికబురు అందించారు. హెచ్ఎల్సీ కాలువలో నీటి ప్రవాహం ప్రారంభం కావడంతో కణేకల్ ఎస్ఎస్ ట్యాంక్‌కు నీటిని తరలించి నిల్వ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. కాలువ ద్వారా వస్తున్న నీటిని అందుబాటులో ఉన్న యంత్రాల సహాయంతో ట్యాంక్‌కు పంపింగ్ చేసి నిల్వ చేస్తున్నామని పేర్కొన్నారు.ఇటీవల ఎస్ఎస్ ట్యాంక్‌లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో పట్టణంలో తాగునీటి సరఫరాపై కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్ఎల్సీ కాలువకు నీరు చేరడంతో పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని అధికారులు చెబుతున్నారు. ట్యాంక్‌లో అవసరమైన స్థాయిలో నీటిని నిల్వ చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కమిషనర్ వివరించారు.ప్రజలు నీటి సరఫరాపై ఎలాంటి అపోహలకు గురికావద్దని, మున్సిపల్ అధికారులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి నిల్వలు సమకూరిన వెంటనే మరో వారం రోజుల్లో గతంలో మాదిరిగానే యథావిధిగా పట్టణానికి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.తాగునీటి సమస్యకు శాశ్వతపరిష్కారందిశగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని, ప్రజలు నీటిని పొదుపుగావినియోగించిమున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు. హెచ్ఎల్సీ జలాల రాకతో పట్టణ ప్రజల్లో నీటి సమస్యపై నెలకొన్న ఆందోళనకు తెరపడే అవకాశం ఏర్పడింది.



- జలాలతో ఎస్ఎస్ ట్యాంక్‌కు నీటి నిల్వ
- నీటి కోసం ఇక ఆందోళన అవసరం లేదు!
- కాలువలోకి చేరుతున్న జలాలు.. ఎస్ఎస్ ట్యాంక్‌లోకి ముమ్మరంగా పంపింగ్
- రాయదుర్గం దాహం తీరే దిశగా అడుగులు
- హెచ్ఎల్సీ నీటితో ఎస్ఎస్ ట్యాంక్ నింపే ప్రక్రియ ప్రారంభం
- మరో వారం రోజుల్లో యథావిధిగా తాగునీటి సరఫరా
- ప్రజలు అపోహలకు గురికావద్దు.. మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి

## 'నేతన్న సేవలో' జాబితా చూపాలంటూ చేనేత కార్మికుల ఆందోళన

### 27వ వార్డు సచివాలయం వద్ద నిరసన



**ధర్మవరం ఆగష్టు 12 మనంన్యూస్ :**
నేతన్న సేవలో' పథకం లబ్ధిదారుల జాబితాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మికులు ధర్మవరం పట్టణంలోని 27వ వార్డు సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అర్హత ఉన్నప్పటికీ తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు.పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ప్రజలకు చూపించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న చేనేత కార్మికులను పక్కనపెట్టి అనర్హులను ఎలా ఎంపిక చేశారని నిలదీశారు. అర్హత లేని వారికి డబ్బులు తీసుకుని పథకం ప్రయోజనంకల్పించారంటూ కొందరు ఆరోపణలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 'నేతన్న సేవలో' కార్యక్రమంలో తమకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై స్పష్టత ఇవ్వడంతోపాటు జాబితాను బహిరంగంగా ప్రదర్శించాలని, అర్హత ఉన్న తమ పేర్లను పరిశీలించి న్యాయం చేయాలని చేనేత కార్మికులుకోరారు.ఈ సందర్భంగా సచివాల యం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



## పురంలో అంబేద్కర్ సర్కిల్‌లో నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

- ట్రాఫిక్ నిబంధనలు పాటించి - సురక్షితమైన ప్రయాణాన్ని కొనసాగించండి - మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

**హిందూపురం ఆగష్టు 12 మనంన్యూస్ :**
హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ నేటి నుండి ప్రజల వినియోగంలోకి వచ్చాయని మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున పేర్కొన్నారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం, వాహనదారులు మరియు పాదచారుల భద్రతను పెంపొందించడం, రహదారి ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. అంబేద్కర్ సర్కిల్ మీదుగా ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున సూచించారు. పాదచారులు కూడా రహదారి దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలుపాటించి,సురక్షితమైన హిందూపురం పట్టణ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## టీకాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

**గాండ్లపెంట ఆగస్టు 12 మనం న్యూస్:** వ్యాధి నిరోధక టీకాలు, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాండ్లపెంట పరిధిలోని కటారుపల్లి, వేపరాల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ గర్భిణులు, చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో వైద్యుల సూచనల మేరకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించుకోవాలని, సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువుకు అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి శిశువుకు నిర్ణీత కాలపట్టిక ప్రకారం అన్ని వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలను తొలగించాలని, దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. నీటి నిల్వలు దోమలకు ఆవాసాలుగా మారుతాయని, దోమతెరలు వినియోగించడం ద్వారా దోమకాటును నివారించవచ్చని తెలిపారు. దోమల నివారణకు ప్రజలు తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉపేంద్రరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ రాజేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు షక్షిన్, రెడ్డికుమారి, పుష్ప, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి

**నల్లచెరువు ఆగస్టు 12 మనం న్యూస్ :** మండల కేంద్రమైన నల్లచెరువు ఒరువాయి రోడ్డు జెండా వేపమాను సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం లో జయంతిని బుధవారం నాడు ఆలయ అధ్యక్షులు నరావుల రవి కుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జయంతి సందర్భంగా వేకువ జామునే అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించి నైవేద్యము సమర్పించారు భక్తాదులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు డా.నిషార్ యాసిన్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తాదులకు అన్నదానము నిర్వహించారు ఈ జయంతి సందర్భంగా ఆలయ అభివృద్ధికి గాను అబ్దుల్ ఖాదర్ మాజీ జడ్పిటిసి 10,116 నల్లచెరువు,దశరథ నాయుడు 11,000 నల్లచెరువు జి. చలమయ్య సామసేను బైలు 10,116,జి.వెంకట లక్ష్మమ్మ 10,116 సామసేను బైలు,బుస్సా శేషు టీచర్ కదిరి 11,111 రూపాయలు అమ్మవారి ఆలయ అభివృద్ధికి గాను చందాలు సమర్పించారు ఆలయ అభివృద్ధికి గాను చందాలు సమర్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## అమ్మవారి గుడి నిర్మాణానికి సహాయం అందిస్తా

**- సిమ్స్ హాస్పిటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్**

కదిరి, ఆగస్ట్12 మనంన్యూస్:-నియోజకవర్గంలోని నల్లచెరువు మండలంలోని ఊరవాయి పంచాయతీ పరిధిలోని మద్దేపల్లి గ్రామాన్ని ఈరోజు సిమ్స్ హాస్పిటల్ అధినేత, ఎన్ వైపిఎస్ ఎన్ ఫౌండర్ నిసార్ యాసీన్ సందర్శించారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోయినా ఎంతో కష్టపడి తమ గ్రామానికి వచ్చిన నిసార్ యాసీన్ కి మద్దేపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ఆయనకు వివరించారు. గ్రామ ప్రజలు అమ్మవారి టెంపుల్‌కు పెయింటింగ్ వేయించి అందంగా తీర్చిదిద్దాలని నిసార్ యాసీన్ కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన త్వరలోనే అమ్మవారి టెంపుల్‌కు పెయింటింగ్ వేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న నిసార్ యాసీన్ మీ సమస్యలు నాకు తెలుసు.. మీకు ఎప్పుడూ నేను తోడుగా ఉంటాను" అని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సిమ్స్ హాస్పిటల్‌కు రావాలని, అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ.అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ.. సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నిసార్ యాసీన్ పై మద్దేపల్లి గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు.



## స్థానిక పోరులో కూటమి జోరు.. గెలుపే లక్ష్యంగా సమరశంఖం

**-కార్యకర్తలంతా ఏకతాటిపైకి రావాలి..ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల అభివృద్ధిని వివరించాలి**

**-పుట్టపర్తిలో జోన్--5 కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి పిలుపు**



**పుట్టపర్తి, ఆగస్టు 12 మనం న్యూస్** స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జోన్--5 టీడీపీ కోఆర్డినేటర్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. జోన్--5 కోఆర్డినేటర్‌గా నియమితులైన అనంతరం తొలిసారిగా సత్యసాయి జిల్లా పుట్టపర్తికి వచ్చిన శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనపై చర్చించారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో టీడీపీ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన, తదుపరి చేపట్టాల్సిన నిర్మాణ పనులపై కూడా చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక పెట్టుబడుల ప్రతిపాదనలు, ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం గురించి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వివరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా పనిచేయాలని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెజార్టీ స్థానాలను కూటమి అభ్యర్థులు గెలుచుకునేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, మూర్తి, గంగాధర్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పశుగ్రాస కొరత నివారణకు సామూహిక గడ్డి పెంపకం

**గాండ్లపెంట ఆగస్టు 12 మనం న్యూస్ :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పశువులకు పచ్చిమేత కొరత ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పశుగ్రాసాన్ని ముందుగానే అందుబాటులో ఉంచేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సామూహిక గడ్డి పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని బనాన్ చెరువుపల్లి గ్రామంలోని బాలం చెరువు వద్ద బుధవారం మండల పశు వైద్య అధికారి చెన్నకేశవులు నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు నాయక్ మాట్లాడుతూ వర్షాలు సక్రమంగా కురవకపోవడం, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితుల కారణంగా పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు, పశువుల కాపరులు అందుబాటులో ఉన్న భూముల్లో గడ్డి పెంచుకోవాలని సూచించారు. సామూహికంగా గడ్డి సాగు చేయడం ద్వారా పశువులకు అవసరమైన పచ్చిమేతను అందుబాటులో ఉంచడంతో పాటు పశుపోషకులపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మొత్తం 20 మంది రైతులు, పశువుల కాపరులు పాల్గొని 10.50 సెంట్ల విస్తీర్ణంలో గడ్డి విత్తనాలను విత్తారు. పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రైతులు పశువుల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పచ్చిమేతతో పాటు అవసరమైన ఇతర పశుగ్రాసాన్ని కూడా ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా ఉన్నందున వాటికి సరిపడా మేత లభించేలా పశు సంవర్ధక శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. సామూహిక గడ్డి పెంపకాన్ని ఇతర గ్రామాల్లోనూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో చంద్రశేఖర్, ఏవో షాదాబ్, పశువైద్య సహాయకులు బాలాజీ, జగదీష్, గంగాధర్, బాబా, సల్మా, గౌతమి, పలువురు రైతులు, పశువుల కాపరులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి బోనాల పండుగ

**- ప్రత్యేక పూజల్లో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, ఆగస్టు12మనంన్యూస్:** సోమదేపల్లి మండలంలో చౌడేశ్వరి అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బుధవారం పాల్గొని చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవ డంలో ఇలాంటి పండుగలు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల పై కదిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

– ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

**తనకల్లు, అగస్ట్12 మనంన్యూస్:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కదిరి నియోజకవర్గం అబ్జర్వార్ రంగని చెంచయ్య నాయుడు తో కలిసి డోర్ టూ డోర్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ:-ప్రజా సంక్షేమ పాలన టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రత్యేకంగా తల్లికి వందనం పథకంతో ఎంతమంది పిల్లలు ఉంటే ఎంతమందికి డబ్బులు వేయడం, అదేవిధంగా గ్యాస్ సిలిండర్లు మూడు ఫ్రీగా ఇవ్వడం, నేతన్న నేస్తం ద్వారా 25000 చొప్పున, రైతు భరోసా కింద ఏడాదికి 7000 రూపాయలు, వృద్ధాప్య పెన్షన్ దివ్యాంగ పింఛన్, ద్వారా ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటవ తారీఖున వేయడం జరుగుతోందని, ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ,ప్రతాప్ రెడ్డి,క్లస్టర్ ఇన్చార్జిలు ప్రసాద్ రెడ్డి, జెరిపిటి రవి, బాలప్ప, నాయకులు శ్రీధర్ రెడ్డి, బహబూబ్ బాషా, ఓబిలేసు,పులి మహేష్,దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవం

**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 12:** ఆషాఢ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో మూలవిరాట్ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహోత్సవంలో భాగంగా మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో జ్యోతులను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలు, కళాకారుల నృత్యాల నడుమ శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. దేవాలయం నుంచి ప్రారంభమైన జ్యోతుల ఊరేగింపు ముద్దిరెడ్డిపల్లిలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. జ్యోతుల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి నామస్మరణలతో ప్రధాన వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు,ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## నేడు పుట్టపర్తిలో 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ

**-జాతీయ జెండాలతో కదంతొక్కనున్న పుట్టపర్తి**

**- దేశభక్తి, జాతీయ ఐక్యతకు చిహ్నంగా ర్యాలీ**

**- ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు భారీగా తరలిరావాలి:**

**- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, ఆగస్టు 12 మనం న్యూస్ :** నేడు పుట్టపర్తిలో 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తిలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగుతుందని వెల్లడించారు. జాతీయ ఐక్యత, దేశభక్తి, జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటిచెప్పేలా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ర్యాలీకి పుట్టపర్తి ముస్తాబు. జాతీయ జెండాలతో పుట్టపర్తి వీధుల్లో దేశభక్తి నినాదాలు మార్మోగేలా భారీ ర్యాలీ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని 'హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ కోరారు.

## నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**– లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి.**

**–– అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మీ హారిక కోట.**



**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 12:** నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని స్థానిక అదనపు జూనియర్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ దేశానికి యువత వెన్నెముక వంటి వారన్నారు. యువత మంచి ఆలోచనలతో ముందుకెళ్లి భారతదేశంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కోసం ఉపయోగించాలన్నారు. డ్రగ్స్, ర్యాగింగ్ వంటి వాటి జోలికి వెళ్లకుండా ఉత్తమ పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ల ద్వారా కాలాన్ని వృధా చేయకుండా విజ్ఞానవంతులు, ఆదర్శ పురుషుల పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో గొప్పదని, మంచి నిర్ణయాల ద్వారా ముందుకు వెళితే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. యువతను మంచి ఆలోచనల వైపు దృష్టిసారించేలా ప్రేరణ కల్పించి వారిలో ఉన్న శక్తిని వెలికి తీసి భారతదేశ నవనిర్మాణంలో భాగస్వాములు కావాలన్న ప్రధాన ఉద్దేశంతో యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థి దశలోని చట్టాలపై అవగాహన పెంచుకొని మన చుట్టూ ఉన్న వారందరికీ చట్టాలపై చైతన్యం తీసుకురావాలన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేసి కేసుల్లో ఇరుక్కుంటే చట్టరీత్యా శిక్షలకు గురికావాల్సి ఉంటుందన్నారు. తద్వారా యావత్ భవిష్యత్తు అంధకారమవుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి శేఖర్, న్యాయవాదులు సంతోషి కుమారి, రవిచంద్ర, నవేర, ఆశా, గురునాథ్, అనిత, అధ్యాపకులు హరినాథ్ బాబు, ధనలక్ష్మి, భార్గవి, వెంకటరమణ, పారా లీగల్ వాలంటీర్లు మార్గదర్శి మాళప్ప, చంద్రకాంత్, సురేష్ కోర్టు సిబ్బంది రాజా తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్.. ఉపాధి హామీలో గోల్‌మాల్...!

**-జాబ్‌కార్డుల సృష్టి.. పనులకు రాకుండానే బిల్లులా..?**

**-మేట్... రూ.200 చొప్పున డిమాండ్ చేశారంటూ గ్రామస్తుల ఆరోపణలు**

**గోరంట్ల, ఆగస్టు 12 మనం న్యూస్:** పేదలకు ఉపాధి కల్పించాల్సిన పథకంలోనే 'గోల్ మాల్' జరిగిందా..?అర్హులైన కూలీలకు దక్కాల్సిన ప్రయోజనాలు పక్కదారి పట్టాయా..?పనికి రాని వారికి సైతం పనులు చేసినట్లు చూపించి బిల్లులు మంజూరు చేశారా..?జాబ్‌కార్డుల విషయంలోనూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా.. గోరంట్ల మండల పరిధిలోని ఓ గ్రామంలో వికసిత్ భారత్––ఉపాధి హామీ పథకం (వీబీ––గ్రామ్ జీ) అమలులో అక్రమాలు చోటుచేసుకున్నా యంటూ గ్రామస్తుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, 'మేట్' బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తుల వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేట్ ఒక్కొక్కరి నుంచి రూ.200 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఈ ఆరోపణలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు. అంతేగాక సంబంధిత వ్యక్తులకు అనుకూలంగా జాబ్‌కార్డులు సృష్టించడం, పనులకు హాజరుకాని కొందరి పేర్లపై సైతం పని చేసినట్లు చూపించి బిల్లులు మంజూరు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత..? నిబంధనలు ఉల్లంఘించారా..? అనే అంశాలపై అధికారిక విచారణ జరగాల్సి ఉంది. ఈ వ్యవహారం గ్రామంలో చర్చనీయాంశంగా మారడంతో సంబంధిత అధికారులు గ్రామానికి వెళ్లి సమావేశమై, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించినట్లు గ్రామస్తుల ద్వారా సమాచారం. అయితే ఈ సమావేశం ఎందుకు నిర్వహించారు..? ఏ అంశాలపై చర్చించారు..? ఎవరెవరు పాల్గొన్నారు..? అనే విషయాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.ఒక గ్రామానికే ఈ వ్యవహారం పరిమితమా..? లేక మండల పరిధిలోని మరికొన్ని గ్రామాల్లోనూ ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయా..? అనే అనుమానాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. జాబ్‌కార్డుల జాబితా, మస్టర్‌రోల్స్, కూలీల హాజరు, పనుల కొలతలు, బిల్లుల చెల్లింపులు, బ్యాంకు లావాదేవీలను సమగ్రంగా పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు. వ్యవహారం బయటకు రావడంతో సంబంధిత వ్యక్తులను కాపాడేలా లోగుట్టుగా వ్యవహారాన్ని చక్కబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం కూడా గ్రామంలో వినిపిస్తోంది. ఇలాంటి ఆరోపణలకు తావిస్తే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినడంతో పాటు ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం ఉద్దేశం గ్రామీణ పేదలకు నిజమైన ఉపాధి కల్పించడం. అలాంటి పథకంలో అవకతవకలకు తావిస్తే అర్హులైన కూలీలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అందువల్ల సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి.. జాబ్‌కార్డుల నుంచి బిల్లుల వరకు పూర్తిస్థాయిలో పరిశీలించి.. ఆరోపణల్లో వాస్తవం ఉందో లేదో నిగ్గు తేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పిఎం సూర్య ఘర్ లక్ష్యాలు వేగంగా పూర్తి చేయాలి

- సోలార్ పథకాలపై కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమీక్ష
- ఆశించిన పురోగతి లేకపోవడంపై అసంతృప్తి..
- అధికారులకు గడువు లోపు లక్ష్యాల పూర్తి ఆదేశాలు



**పుట్టపర్తి, ఆగస్టు 12 మనం న్యూస్ :** పి.ఎం. సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం అమలులో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా సర్కిల్ పరిధిలో మొత్తం 1,600 సోలార్ ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో పుట్టపర్తి డివిజన్‌కు 500, కదిరి డివిజన్‌కు 500, హిందూపురం డివిజన్‌కు 600 చొప్పున లక్ష్యాలు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ ప్యానెళ్ల అమరిక పనులు సంతృప్తికరంగా సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడే పి.ఎం. కుసుమ్ పథకం ప్రగతిని పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పీడీ డీఆర్‌డీఏకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో విద్యుత్ శాఖ ఎస్ఈ మోసెస్, ఈఈలు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఘనంగా "మన ఇంటికి - మన శ్రావణి" డోర్ టు డోర్ కార్యక్రమం



**శింగనమల ఆగస్టు 12 మనం న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు, శింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పిలుపు మేరకు క్లస్టర్--3 ఇంచార్జ్ ముంతా నరేష్ ఆధ్వర్యంలో శింగనమల మండలం శివపురం గ్రామంలోని 89వ బూత్‌లో "మన ఇంటికి -- మన శ్రావణి" డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతున్న తీరును ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పత్రా వెంకట రాముడు, బండమీదపల్లి టీడీపీ నాయకులు కాయల రమణ యాదవ్, డీలర్ చెన్నయ్య, రామన్న, ప్రతాప్, చక్రాయపేట భాస్కర్ రెడ్డి, వంశీ, వెంకట రాముడు, పత్రా శివ, పత్రా రవి, వడ్ల సాంబశివుడు, బయన్న, వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, వడ్ల రవి, రమేష్, తాతయ్య, వడ్డే రాము, వెంకటేష్, కోటి పెద్దన్న, రామంజి, ఓబులేసు, ఈశ్వరయ్య, నాగరాజు, చిన్న కుళ్ళాయప్ప, దాసరి కళ్యాణ్, పత్ర గొల్ల శీన, నాగరాజు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో సీడ్ బాల్స్ చల్లిన అటవీ శాఖ



**నల్లచెరువు, ఆగస్టు 12 మనం న్యూస్:** పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణే లక్ష్యంగా నల్లచెరువు మండల అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొక్కంటి బీట్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామ సరిహద్దు అటవీ ప్రాంతంలో సుమారు 18 వేల సీడ్ బాల్స్‌ను వెదజల్లారు.భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని అందించాలనే ఉద్దేశంతో ఉసిరి, చింత, వేప, కానుగ, రావి, మర్రి, జువ్వి, రోజ్‌వుడ్ తదితర వివిధ రకాల మొక్కల విత్తనాలతో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను అటవీ ప్రాంతంలో చల్లారు. రాబోయే వర్షాలకు విత్తనాలు మొలకెత్తి, మొక్కలుగా ఎదిగి ఈ ప్రాంతం క్రమంగా దట్టమైన అడవిగా మారుతుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కొక్కంటి ఎఫ్‌బీఓ అనిల్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను బలోపేతం చేయడమే జ్ఞానజ్యోతి లక్ష్యం



**గాండ్లపెంట ఆగస్టు 12 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న మూడు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండో రోజు శిక్షణ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించి, చిన్నారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సూపర్‌వైజర్ మౌలాభి తెలిపారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మౌలాభి మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వెలికితీయడంపై కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడం, ఆటలు, అభ్యాస కార్యక్రమాల ద్వారా వారి ఆసక్తిని పెంచడం వంటి అంశాలను శిక్షణలో వివరించినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ తమ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. చిన్నారుల విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, మానసిక వికాసంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ చిన్నారుల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడంలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో సూపర్‌వైజర్ మౌలాభి, టీచర్లు షంషీర్, సూర్యశేఖర్, జయరాం ప్రసాద్ అంగన్‌వాడీ కార్యకర్తలకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. చిన్నారుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రాయోగిక పద్ధతుల్లో వివరిస్తూ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సీడీపీవో నిహారిక శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించారు. శిక్షణా కార్యక్రమం నిర్వహణ, కార్యకర్తల పాల్గొనడం, వారికి అందిస్తున్న అంశాలను ఆమె పరిశీలించారు. రెండో రోజు కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు



నార్పల ఆగస్టు 12 మనం న్యూస్ : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కావేరి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలని, జ్ఞానం పెంపొందించుకోవడానికి ఉన్నత వ్యక్తిత్వం నిర్మించుకోవడానికి గ్రంథాలయాలు చక్కగా దోహదం చేస్తాయని తెలిపారు. ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయాలకు రంగనాథన్ అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు కార్యక్రమంలో సీనియర్ గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 14 15 బిఎస్ఎన్ఎల్ మెగా మేళా

**కదిరి రూరల్ ఆగస్టు 12 మనం న్యూస్:** కదిరి పట్టణంలో ఈ నెల 14, 15 తేదీలలో స్థానిక కాలేజీ సర్కిల్ నందు బిఎస్ఎన్ఎల్ మెగా మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ ఎస్ డి ఈ కె. బి ప్రతాప్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ప్రోడక్ట్ ఉచిత సిమ్ములు, ఎఫ్ టి టి హెచ్ హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కోసం ప్రజలు సంప్రదించాలన్నారు. ఉచిత సిమ్ములతోపాటు ఎఫ్ టి టి హెచ్ హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం వెంటనే పొందవచ్చని , ఈ అవకాశాన్ని కదిరి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

# అమ్మలగన్న అమ్మకు అభిషేకం.. భక్తితో మొక్కిన భక్తజనం

- ఘనంగా చౌడేశ్వరి జయంతి వేడుకలు.. ఆధ్యాత్మిక శోభతో గుమ్మయ్యగారిపల్లి






**గోరంట్ల. ఆగస్టు 12 మనం న్యూస్ :** అమ్మలగన్న అమ్మగా భక్తుల కొంగుబంగారంగా కొలువైన చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లిలో భక్తి శోభ వెల్లివిరిసింది. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయంలో విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజుస్వామి ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవి స్వామి మాట్లాడుతూ.."చౌడేశ్వరి అమ్మవారు గ్రామ ప్రజల ఆరాధ్య దైవం. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం. ప్రతి ఏడాది అమ్మవారి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నాం. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నామని డాక్టర్ బి. దేవరాజుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పుటక శంకర్, రామ్మోహన్ రెడ్డి, ధనుంజయ, ఆదినారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటప్పతో పాటు గ్రామస్థులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం డాక్టర్ బి. దేవరాజుస్వామి చేతుల మీదుగా కేక్ కట్ చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# ఆటో కార్మికుడికి నిసార్ యాసీన్ ఆర్థిక సహాయం

సిమ్స్ హాస్పిటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్



**కదిరి, ఆగస్టు12 మనంన్యూస్:** నల్లచెరువు మండలంలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కుళ్లాయప్ప పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సిమ్స్ హాస్పిటల్ అధినేత,ఎన్ వై పి ఎస్ ఎన్ ఫౌండర్ నిసార్ యాసీన్ మానవతా దృక్పథంతో బుధవారం స్పందించారు. ఈ సందర్భంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. అలాగే, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా సిమ్స్ హాస్పిటల్‌కు వచ్చి తనను కలవాలని, అవసరమైన నిత్యావసర సరుకులు కూడా అందిస్తానని నిసార్ యాసీన్ హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ" అనే సంకల్పంతో ఎన్ వై పిఎస్ ఎన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# రాగి సాగులో అద్భుతమైన ఫలితాలు

**-రైతు సాగు చేసిన రాగి పంటను పరిశీలించిన ప్రతినిధి,**

**- రాగి రకం: హెచ్,ఆర్ -13**

**కుందుర్పి ఆగస్టు 12 మనం న్యూస్ :** రాగి సాగులో హెచ్ ఆర్ 13రకం రాగి విత్తనాలుతో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని ఆ సంస్థ నిర్వాహకులు, ప్రతినిధులు అన్నారు. బుధవారం శినమజ్జన ఫల్లి ప్రక్కన పరుశురాం పురం గ్రామంలో రైతులకు హెచ్ ఆర్ 13 రకం రాగి విత్తనాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రైతు సాగు చేసిన రాగి పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హెచ్ ఆర్ 13 రకంతోను తో భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ఐసిఎ ఆర్ ఐఐ యం ఆర్ వారి ఆధ్వర్యంలో, కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సహకారంతో రైతులకు పంపిణీ చేసిన హెచ్,ఆర్ 13 రాగి విత్తనాలు పచ్చని పంటతో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయి. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించి, చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్న ఆ సంస్థ వారికి కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. రైతు అభివృద్ధి చిరుధాన్యాల ప్రోత్సాహం స్థిరమైన వ్యవసాయం కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సహెచ్ ఆర్ 13 రాగి రైతుల అభివృద్ధికి నాణ్యమైన విత్తనం అని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# సాపురంలో విద్యుత్ ఘాతానికి రైతు మృతి



**గుంతకల్లు ఆగష్టు 12 ( మనం న్యూస్ ):** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో విద్యుత్ ఘాతానికి రైతు బోయ ఆంజనేయులు మృతి చెందిన ఘటన విషాదం నింపింది. గ్రామానికి చెందిన ఆంజనేయులు బుధవారం ఉదయం కంది సాగు పనుల నిమిత్తం తన పొలానికి వెళ్లారు. ఈ క్రమంలో పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరు ఆయన ఎద్దుపై పడింది. ఎద్దును కాపాడేందుకు ప్రయత్నించిన ఆంజనేయులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పొలాల వద్ద తెగిపడిన విద్యుత్ వైర్లను సకాలంలో తొలగించకపోవడం, విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని గ్రామస్తులు ఆరోపించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# బ్యాంకుల్లో 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి

**- యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ ఎదుట ఉద్యోగుల ధర్నా**

**- కేంద్ర ప్రభుత్వం, ఐబీఏ వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్**

**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 12:** బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని (5 డేస్ బ్యాంకింగ్) తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు ఎస్ బి యు) ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సిబ్బంది నిరసన చేపట్టారు. బుధవారం కెనరా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఎదుట ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగుల సుదీర్ఘకాల డిమాండ్‌గా ఉన్న వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ బి ఏ) తక్షణమే స్పందించి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల పనిదినాల విధానం అమలుతో ఉద్యోగులకు మెరుగైన పని--వ్యక్తిగత జీవన సమతుల్యత లభిస్తుందని, అదే సమయంలో బ్యాంకింగ్ సేవల నిర్వహణకు అనుగుణంగా విధానాన్ని అమలు చేయవచ్చని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, మారుతి ప్రసాద్, భాను ప్రకాష్, మురళి, సుదర్శన్, శ్రీదేవి, త్రివేణి, నీరజతో పాటు పలువురు బ్యాంకింగ్ సిబ్బంది, యూనియన్ సభ్యులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.



# బంగారు కుదువ పేరుతో ఘరానా మోసం

**- అర్ధ కిలో బంగారానికి రూ.11.70 లక్షలు అప్పు..**

**- తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడి ఆందోళన**

**- పాన్ బ్రోకర్ ఇంటి వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు నిరసన..**

**- పోలీసుల జోక్యంతో స్టేషన్‌కు ఇరువర్గాలు**



**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 12:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో బంగారు కుదువ వ్యాపారి (పాన్ బ్రోకర్)పై మోసం ఆరోపణలు కలకలం రేపాయి. తన వద్ద కుదువ పెట్టిన సుమారు అర్ధ కిలో బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ వికలాంగుడైన షామీర్ భాష కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. బాధితుడి వివరాల ప్రకారం.. 2014లో హిందూపురానికి చెందిన పాన్ బ్రోకర్ భాస్కర్ వద్ద సుమారు అర్ధ కిలో బంగారాన్ని కుదువ పెట్టి రూ.11.70 లక్షలు తీసుకున్నాడు. అనంతరం అప్పు, వడ్డీ చెల్లించి తన బంగారాన్ని విడిపించుకునేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ బంగారం తిరిగి ఇవ్వలేదని షామీర్ భాష ఆరోపించారు. ఈ విషయమై హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పలుమార్లు ఆశ్రయించినా న్యాయం జరగలేదని తెలిపారు. దీంతో బుధవారం సీపీఐ పట్టణ కార్యదర్శి కనిసెట్టిపల్లి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో షామీర్ భాష, ఆయన కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు పాన్ బ్రోకర్ భాస్కర్ ఇంటి వద్ద బైఠాయించి నిరసన చేపట్టారు. కుదువ పెట్టిన బంగారాన్ని అసలు, వడ్డీ తీసుకుని వెంటనే తిరిగి ఇవ్వాలని, బాధితుడికి న్యాయం చేయాలని, పాన్ బ్రోకర్‌పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా బంగారం అమ్మేశామని, ఏమైనా ఉంటే కోర్టును ఆశ్రయించుకోవాలని భాస్కర్, ఆయన భార్య చెప్పినట్లు బాధితులు ఆరోపించారు. బంగారం తిరిగి ఇచ్చే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని బాధిత కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న హిందూపురం టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించడంతో వారు స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం ఏఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో ఇరువర్గాల వాదనలు విని విచారణ చేపట్టారు. బంగారం కుదువ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో బాధితులు షామీర్ భాష ఆయన భార్య అయేషా బంధువులు, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సబిరా, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సమివుల్లా, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుల ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను బలోపేతం చేయడమే జ్ఞానజ్యోతి లక్ష్యం



**అమడగూరు ఆగస్టు 12 మనం న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న మూడు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండో రోజు శిక్షణ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించి, చిన్నారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సూపర్‌వైజర్ గంగాదేవి తెలిపారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ గంగాదేవి. మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వెలికితీయడంపై కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడం, ఆటలు, అభ్యాస కార్యక్రమాల ద్వారా వారి ఆసక్తిని పెంచడం వంటి అంశాలను శిక్షణలో వివరించినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ తమ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. చిన్నారుల విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, మానసిక వికాసంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ చిన్నారుల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడంలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓ 1.జిలాన్ బాషా 2 సంపూర్ణ. సూపర్‌వైజర్ గంగాదేవి. టీచర్లు ధనంజయ చంద్రమోహన్ శ్రీనివాసులు. అంగన్‌వాడీ కార్యకర్తలకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. చిన్నారుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రాయోగిక పద్ధతుల్లో వివరిస్తూ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సీడీపీవో రెడ్డి రవణమ్మ. శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించారు. శిక్షణా కార్యక్రమం నిర్వహణ, కార్యకర్తల పాల్గొనడం, వారికి అందిస్తున్న అంశాలను ఆమె పరిశీలించారు. రెండో రోజు కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**గోరంట్ల, ఆగస్టు 12 మనం న్యూస్:** భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలువైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు గోరంట్ల పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని శక్తి స్వరూపిణిగా ఆరాధించే భక్తులు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గోరంట్ల పట్టణ నడిబొడ్డున ప్రధాన రహదారి గాంధీ సర్కిల్ సమీపంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, అర్చకుల ఆధ్వర్యంలో బుధవారం జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం పలు రకాల అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. తదుపరి అష్టోత్తర నామావళి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన విశిష్టతను భక్తులకు తెలుపుతూ పురాణ విశ్వాసాల ప్రకారం చౌడేశ్వరి అమ్మవారు ఆదిపరాశక్తి స్వరూపంగా అవతరించి, దుష్టశక్తులను సంహరించి ధర్మాన్ని కాపాడిన తల్లిగా భక్తులచే కొలువబడుతున్నారు. అమ్మవారి అవతారాన్ని శక్తి, ధైర్యం, రక్షణకు ప్రతీకగా భావిస్తూ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. అందుకే అమ్మవారి జయంతిని అత్యంత పవిత్రమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారని వివరించారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో అలసత్వం సహించేది లేదు



- ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరగాలి
  ప్రతి ఆరోగ్య సూచీలో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి
- ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎంటిపి మందులు విక్రయిస్తే కఠిన చర్యలు
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, ఆగస్టు 12 మనం న్యూస్ :** ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం, సంతృప్తి పెరిగేలా వైద్యాధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లాలోని ప్రాథమిక, ద్వితీయ శ్రేణి వైద్యాధికారులతో వివిధ ఆరోగ్య సూచీలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రతి ఆరోగ్య సూచీలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ద్వారా సేకరిస్తున్న ప్రజాభిప్రాయంలో సానుకూల ఫలితాలు వచ్చేలా ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.

**మాతృ, శిశు మరణాలపై ప్రత్యేక దృష్టి:** మాతృ, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించేందుకు గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, పోషకాహారం అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల వైద్య పర్యవేక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

**ఎంటిపి మందుల విక్రయాలపై నిఘా:** గైనకాలజిస్ట్ వైద్యుల అధికారిక ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో ఎంటిపి మందులు విక్రయించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఔషధ నియంత్రణ అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని వేగవంతం చేసి జిల్లాను టీబీ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కుష్టు, ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీతో కలిగే ఆరోగ్య సమస్యలు, కౌమారదశలో ఎదురయ్యే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ నియంత్రణ విధానాలపై కూడా అర్హులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను వైద్యాధికారులు తక్షణమే స్వాధీనం చేసుకుని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ప్రధాన ఆసుపత్రి వరకు మౌలిక సదుపాయాలు, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం, సంబంధిత శాఖల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డివిజనల్ మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన కదిరి విద్యార్థులు

**కదిరి రూరల్ ఆగస్టు 12 మనం న్యూస్:** పట్టణంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అమరావతి ఛాంపియన్షిప్ పోటీలలో తమ సత్తాను చాటి విజయం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ పాఠశాలలోని నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలోని బసవన్నపల్లి పాఠశాలలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్--2026 జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కదిరి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారనీ.
వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ఆమె తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన బి. హయాత్ని కబడ్డీ–జి. రాజశ్రిత హైజంప్ డి. మనస ఖో–ఖో జి. దీక్షిత 800 మీటర్ల పరుగు పందెం క్రీడా పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎ పి టి డబ్లు ఆర్ ఎస్ కదిరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి, పీ.ఈ.టీ సుజాత, ఉపాధ్యాయులు , సిబ్బంది విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కదిరిపాఠశాలకు, శ్రీ సత్యసాయి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందిస్తున్న క్రీడా ఉపాధ్యాయులు, కోచ్‌లను వారు అభినందించారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కళ్యాణదుర్గం టౌన్ ఆగస్టు 12 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహణ దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడమే లక్ష్యం కళ్యాణదుర్గంలోని ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కళాశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ.. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దేశవ్యాప్త కార్యక్రమమే హర్ ఘర్ తిరంగా ఉద్యమమన్నారు. ప్రజల్లో దేశభక్తి, జాతీయ స్పృహ, ఐక్యతను పెంపొందించడంతో పాటు జాతీయ జెండాపై గౌరవం, అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ప్రతి పౌరుడు తమ నివాసాలపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు వనిజ, రాధాకృష్ణ, జేకేసీ మెంటార్ అనిల్, భాష, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# పులేరు గ్రామంలో భూ సర్వేపై ర్యాలీ

- భూ హద్దులకు స్పష్టత.. రికార్డులకు భద్రత...
- ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్



**గోరంట్ల, ఆగస్టు 12 మనం న్యూస్:** వందేళ్ల నాటి భూ వివరాలకు ఆధునిక సాంకేతికతతో కొత్త రూపం.. రైతుల భూములకు కచ్చితమైన హద్దులు, పారదర్శకమైన రికార్డులే లక్ష్యంగా భూ రీసర్వే చేపడుతున్నట్లు రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్ తెలిపారు. రీసర్వే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకుని తమ భూముల వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. గోరంట్ల మండలం పులేరు గ్రామపంచాయతీ, వెంకటరమణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పులేరు గ్రామ పొలాల్లో భూ రీసర్వేపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులేరు గ్రామ పొలాల్లో మొత్తం 3,399 ఎకరాల భూమి ఉండగా, 11:41 ఖాతా నంబర్లు, 362 సర్వే నంబర్లు ఉన్నట్లు తెలిపారు. దాదాపు వంద సంవత్సరాల క్రితం జరిగిన భూ సర్వే అనంతరం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రీసర్వే ద్వారా భూమి విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, భూ యాజమాన్య వివరాలను మరింత కచ్చితంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులను పరిశీలించి అర్హులైన భూ యజమానులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని చెప్పారు. పాసుపుస్తకంలో భూమికి సంబంధించిన స్కెచ్‌ను కూడా పొందుపరుస్తామని వివరించారు. రీసర్వే సమయంలో రైతులు తమ వద్ద ఉన్న పాత భూ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర రికార్డులను అధికారులకు చూపించి వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. భూమి హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్ల విషయంలో ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించడంతో పాటు భూ రికార్డులను పారదర్శకంగా, కచ్చితంగా నిర్వహించేందుకు రీసర్వే దోహదపడుతుందని సోమశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల సర్వేయర్ కోదండపాణి, వీఆర్వో నాగరాజుస్వామి, సచివాలయ సర్వేయర్ కాశీ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**కదిరి ఆగస్టు 12 మనం న్యూస్:** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కదిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో బుధవారం ఏ ఐ ఎస్ఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు వేమయ్య యాదవ్ పాల్గొని ఏ ఐ ఎస్ ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ. 1936 ఆగస్టు 12న యూపీ రాజధాని లక్నో నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందనీ. ఆనాడు బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిందన్నారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో జరిగిన నూతన విద్యార్థి సంఘాన్ని ఆవిష్కరించి, స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థి పోరాటాలకు నాంది పలికారనీ. ఆనాటి నుండి నేటి వరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, సమానత్వం, సమ సమాజం కోసం అనేక పోరాటాల్లో ఉవ్వెత్తున ఎగిసిన కెరటం ఏఐఎస్ఎఫ్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్ , కుమార్, సాయికుమార్, భువనేశ్వర్, అశోక్, వినయ్, అభిషేక, సిద్ధార్థ, విగ్నేష్, సోము, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు జ్ఞానజ్యోతి'పై శిక్షణ



**శింగనమల ఆగస్టు 12 మనం న్యూస్ :** అంగనవాడి అభివృద్ధి లక్ష్యంగా రెండవ రోజు జ్ఞానజ్యోతి'పై శిక్షణ కార్యక్రమం ఐసీడీఎస్ సిడిపిఓ చల్ల లలితమ్మ అన్నారు బుధవారం సింగనమల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఒ చల్ల లలితమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగనమల మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పే విధానంలో మెళకువలపై శిక్షణ ఇచ్చామన్నారు. అభ్యాసనా నైపుణ్యాలు పెంపొందిస్తారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి పేరిట ప్రత్యేక శిక్షణను అధికారులు ఇస్తారన్నారు. నూతన విద్యా విధానం అమలులో భాగంగా బోధనా తీరుపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్ డి ఆర్ పి లు పరశురాముడు శ్రీనివాసులు రామ్ మూర్తి అంగన్వాడీ సూపర్వైజర్లు కల్పన నేతాజీ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.